శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక.

రెండునెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)

సంపుటము ౨౯. | విక్రమ చైత్ర వైశాఖములు. | సంచిక ౧.



కాకినాడ:

పరిషత్కార్యాలయమునఁ బ్రకటింపఁబడినది.

చందా, పోష్టువ్యయములతో సంవత్సరమునకు రు 3-౦-౦.

విడిసంచిక. రు. ౦-౮-౦.

1940-41 ఏప్రిల్, మెయి.

విషయసూచిక.

శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్త్రిక.

కాకినాడ.

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౨౯. { విక్రమ చైత్రవైశాఖములు. } సంచిక ౧.

స్వవిషయము.

ఈసంచికతోఁ బరిషత్పత్త్రిక కిరువదితొమ్మిదవ సంపుటము ప్రారంభమగుచున్నది. క్రిందటి సంపుటమున- చిత్రకవి పెద్దనార్యుని లక్షణసారసంగ్రహము ముగింపఁబడినది. సీతారామచరిత్రమునఁ గొంత భాగము మాత్రమే ముద్రింపఁగలిగితిమి. మిగిలిన ప్రబంధములవలెఁగాక నిది మిక్కిలి పెద్దది యగుటచే నంతకుమించి ప్రకటింప వీలు కలుగలేదు. పరిషత్పుస్తకభాండాగారమను పేరఁ బ్రకటింపఁబడుచున్న Descriptive Catalogue లో మూఁడవభాగము మొదలుపెట్టి యుంటిమి. పూర్వపుభాగములవలెఁగాక నీభాగమునుండి యీ గ్రంథములను వేఱువేఱు శీర్షికలను విభజించి విపులముగ నందలి విషయములఁ బాఠకులకుఁ దెలుపఁదలఁచియున్నారము. లక్షణగ్రంథములలోఁ గొన్ని యీరీతి నిరువదియెనిమిదవసంపుటమున విమర్శింపఁబడినవి. ఈసంపుటము రెండవసంచికనుండియుఁ బ్రాచీనప్రబంధమగు ఉదయనోదయము ప్రారంభింపఁబడును. దానివ్రాఁతప్రతి యొకటియే మాకు శ్రీ మానవిల్లి రామకృష్ణకవి ఎం. ఏ. గారివలన లభించినది. వేఱొకప్రతి లభించి యుండలేదు. ఎచటనైన మఱియొక ప్రతియున్నచోఁ బాఠకులను దెలుపఁ గోరుచున్నాము.

ప్రథమమునుండియుఁ బరిషత్తు తనశక్తికొలఁది భాషాభిమానముతో గ్రంథప్రకటనాదికార్యముల నడపుచున్నది. పరిషదుద్దేశములకును, ఆంధ్రభాషోద్ధరణమునకును బ్రతికూలముగనుండు వ్యావహారిక భాషను, అందు రచింపఁబడు గ్రంథములను నిరసించుచునే యున్నది. ప్రాచీనాంధ్రభాషయు, నందు రచింపఁబడిన ప్రబంధాదులును దమకు రుచింపవని ఘోషించువారితోఁ బరిషత్తున కెట్టిసంబంధమును లేదు. ఉత్తమప్రాచీనప్రబంధములుగాడ నిట్టివారి యాగ్రహమునకు గుఱియగుచున్నవి ప్రాచీనమనిన వీరికి గిట్టుటలేదు. అట్టివారి నటుండనిండు భాషాభిమానులు చేయవలసినపనులు చాలఁ గలవు. ధనాభావముచేతను, విద్యాధికులకుఁ దమభాషయందుఁ దగినయభిమానము లేకపోవుటచేత నట్టికార్యముల నన్నిటిని నిర్వహించుటకుఁ బరిషత్తునకు వీలు కలుగుటలేదు.

పరిషత్కార్యాలయమున నముద్రితగ్రంథములయు ముద్రితగ్రంథములయుఁ బ్రతులు పెక్కులు గలవు. అముద్రితగ్రంథముల ప్రతులను వ్రాయించి ప్రకటించుట భాషాభిమానులకు ముఖ్యకర్తవ్యమై యున్నది. అదిగాక ముద్రితప్రబంధములు, మహాభారతాదులకుఁగల ప్రతులఁ బరిశోధించి, పాఠభేదములను బరిశోధించి యాగ్రంథములను దిరిగి ప్రకటింపవలసియున్నది. ఇట్టివి చేయుట కుదారులగు భాషాభిమానులు పూనుకొనవలసినదిగాని పరిషత్తువంటి సంస్థ యొక్కటియే ప్రత్యేకముగ నెఱవేర్చుట దుష్కరము. ప్రతిగ్రంథమును దిరిగిముద్రించుట కగువ్యయము విశేషముగ నుండును. తగిన ధనసహాయములేక యట్టిది నెఱవేర్చుట కష్టసాధ్యము. అయినను బరిషత్కార్యాలయమున వీలగునంతవఱకు వేర్వేఱు ప్రతులను బరిశోధించి యందుఁగల పాఠములను వ్రాయించుచున్నారము. కావ్యాలంకారచూడామణిలోని పాఠములను సేకరించి పత్త్రికయందే ప్రకటించుచున్నాము. కాశీఖండము, పారిజాతాపహరణము మొదలగు ముఖ్యప్రబంధముల వ్రాఁతప్రతులఁ బరిశోధించి పాఠభేద వ్రాయించుటకుఁ బ్రయత్నములు జరుగుచున్నవి. ప్రతిభాషాభిమానియుఁ దనకభిమానముగల గ్రంథము నొకదానినిదీసికొని వ్రాఁతప్రతులతో సంప్రదించి తనవిమర్శనఫలితములను వ్యాసపూర్వకముగఁగాని, గ్రంథపూర్వ

కముగఁగాని వెలువఱచుట ముఖ్యకర్తవ్యమని యెంచవలసియున్నది. దోషారోపణముతోడనే తాము కృతకృత్యులమైతిమని నేటివిమర్శకులలోఁ గొందఱు తలంచుచున్నారు. అట్లుగాక ప్రతివిమర్శకుఁడును భాషాభిమానియుఁ దాను జేయవలసిన భాషాసేవయందు సహస్రాంశమైనను జేయఁగలిగినచో మనభాష కిట్టి పరిస్థితు లుండవనియే మానమ్మకము. నేటిగ్రంథముల నుపయుక్తమగు భాషనుగూర్చిగాని యందలి భావములనుగూర్చిగాని విశేషముగఁ దెలుపవలసినది లేదు. కాలమే యందలి మంచిచెడ్డలను నిర్ణయింపఁగలదు. నేటికవులు, నాటకనవలా రచయితలు నన్యభాషావ్యామోహమును వదలలేక తమగ్రంథములను కేవల మనుకరణములుగ రచించుచున్నారు. అట్టి యనుకరణములు భాషాభ్యుదయమున కుపకరింపకపోవుటయేగాక కవులు తమ స్వతంత్రతను, ప్రతిభాశక్తిని గోల్పోవుటకుఁ గారణములగుచున్నవి. అన్యభాషలఁగల యుత్తమరచనముల నాంధ్రీకరించుటయుఁ గొన్నియెడల ననుకరించుటయు యుక్తమే; కాని దేశకాలపరిస్థితులను, సాంఘికాదివిషయములను గమనించి తగినరీతిని వలయుమార్పులను గావింపవలసియుండును.

మఱియొకవిషయము. శ్రీ పీఠికాపురాధీశ్వరులసహాయముచే వెలువడుచున్న శ్రీ సూర్యరాయాంధ్రనిఘంటువు రెండవభాగము ప్రచురింపఁబడినది. మూఁడవభాగము ముద్రింపఁబడుచున్నది. ప్రథమమున నజాది పదములును, ద్వితీయమున 'కవర్గ' పదములును గలవు. నిఘంటువునుగూర్చి సహృదయు లెన్నివిధముల విమర్శించినను, వారి విమర్శనములకుఁ దగిన సమాధానముల నొసఁగుచు నందలి మంచిచెడ్డలను వందనశతంబులతో స్వీకరింతుము. నిఘంటుప్రకటనము కడుంగడు కష్టసాధ్యమని యందఱెఱింగినవిషయమే. మిగిలినదేశభాషలందును, పాశ్చాత్యభాషలయందును నట్టిరచన మెంతకాలముపట్టుచున్నదో మనకు విదితమే. ఈ నిఘంటువునఁ బ్రమాదవశమున నేమైన పదములు వదలఁబడినచో నవి యనుబంధమునఁ బ్రకటింపఁబడును. నిఘంటుప్రకాశకులకును, రచనావర్గమునకును భాషాభిమానమే ప్రధానమనియుఁ, దమదోషముల సవరించుటకెట్టియభ్యంతరము నుండదనియు విమర్శకులు గ్రహింతురుగాక.

కళాప్రపూర్ణుల సన్మానము.

బ్రహ్మశ్రీ జయంతి రామయ్యపంతులు బి. ఏ. బి. ఎల్. గారిని- ఆంధ్రవిశ్వకళాపరిషత్తు "కళాప్రపూర్ణ" బిరుదమొసఁగి గౌరవించినందులకు నమలాపురవాసులెల్లరు తమయానందమును వెల్లడించుచు, శ్రీపంతులుగారు దేశమునకును, ఆంధ్రభాషామతల్లికిని జేసిన సేవను గొనియాడుచు, ఈనెల 18-4-1940 వ తేది గురువారమునాఁడు కవిశేఖరులగు బ్రహ్మశ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహకవివర్యుల యాధిపత్యమున స్థానికోన్నతపాఠశాలాభవనమున సభఁగావించిరి. కోనసీమవాసులగు విద్యావృద్ధులు పెక్కండ్రు సభనలంకరించిరి. పురమందలి న్యాయవాదిప్రముఖులును, వర్తకశిరోమణులును, అధికారవరులును, అధ్యాపకబృందమును, విద్యార్థులును సమావేశమున కరుదెంచిరి.

తొలుత మహారాజశ్రీ కూచిమంచి గోపాలకృష్ణమ్మ ఎమ్. ఏ. ఎల్. టి. గారు కవిశేఖరుల సభ కధ్యక్షులుగ నుపపాదించుచు, నధ్యక్షులయు, కళాప్రపూర్ణులయు సుగుణసంపత్తిని, భాషాసేవను విశదీకరించిరి.

తరువాత నధ్యక్షపదవి నలంకరించి శ్రీనృసింహకవిగారు శ్రీపంతులుగారిబాల్యము, విద్యాభ్యాసము, అధికారగౌరవము, భాషాసేవ, కార్యదీక్ష మున్నగు సుగుణముల నుద్దేశించి విపులముగ నుపన్యసించిరి. మఱియు శ్రీపంతులుగారు కలెక్టరు పదవియందుండియు తామ్రశిలాశాసనపరిశోధన మొనరించి దేశచరిత్రకు భాషాచరిత్రకుఁ జేసిన సేవ యపారమని నుడివిరి.

పిమ్మట, అమలాపురవాసుల పక్షమున నోడూరి అచ్యుతరామచంద్రమూర్తి బి ఏ. బి. ఎల్. గారు అభినందనపత్రికఁ జదివి శ్రీకళాప్రపూర్ణులకు సమర్పించిరి.

బ్రహ్మశ్రీ కవితాభూషణ, విద్వాన్, వెంపరాల సూర్యనారాయణశాస్త్రిలుగారు శ్రీసూర్యరాయాంధ్రనిఘంటు కార్యస్థానమునఁ జాలకాలము పండితులుగా నుండుటం జేసి, శ్రీపంతులుగారు నిఘంటు

నిర్మాణమందుఁ జూపిన ప్రతిభావిశేషమును, సకలభాషలయందుఁ గల సర్వతోముఖపాండిత్యమును, కార్యదీక్షయు, గ్రామ్యభాషానిరసనదక్షత్వమును, ఆంధ్రసాహిత్యపరిషత్సంస్థాపనమును వివరించుచు నేఁడాంధ్రవిశ్వవిద్యాలయము వారొసంగిన "కళాప్రపూర్ణ" బిరుదము నభినందించుచుఁ బద్యములఁ జదివిరి.

బ్రహ్మశ్రీ ఉభయభాషాప్రవీణ గరిమెళ్ల వేంకటలక్ష్మీనరసింహశాస్త్రిలుగారు, శ్రీపంతులుగారి సాహాయ్యముఁ బడసిన గ్రాంథికాంధ్రము, నిరాతంకముగ వర్ధిల్లుచుఁ దొంటికంటె రాజమర్యాదలఁ బడయుచుఁ దెలుఁగుదేశమున వన్నెకెక్కఁగలదనియు, శ్రీపంతులుగారు స్థాపించిన సాహిత్యపరిషత్పత్రిక యితోభివృద్ధిఁ బడసి వర్ధిల్లఁగలదనియు నుడివిరి.

మహారాజశ్రీ గార్లంక వీరవేంకటసత్యనారాయణ బి. ఏ. ఎల్. టి. గారు మాటాడుచు విద్యార్థులను సంబోధించి కళాప్రపూర్ణులను, కవిశేఖరులను నాదర్శముగఁ గయికొని వారివలె భాషాసేవయు, దేశాభిమానమును, త్యాగాసక్తియు, కార్యదీక్షయుఁ జూపి యభివృద్ధిఁ బొందుఁడని యుత్తేజకముగ నుపన్యసించిరి.

శ్రీరామయ్యపంతులుగారు, అమలాపురపౌరులు తమకుఁ జేసిన సన్మానమునకుఁ దమమానసమునఁ గల యానందమును వెల్లడించుచుఁ దమభాషాసేవ కంతకు శ్రీ శ్రీ శ్రీ పీఠికాపురాధీశ్వరుల నిరంతరభాషాభిమానముతోడి యపారమగు త్యాగమే కారణముగాని యన్యమేదియుఁ గాదని నొక్కి వక్కాణించిరి మఱియు యథాశక్తిగ నింతదనుక ఆంధ్రసాహితికి సేవ నొనర్చితిననియు, నిఁక దానిపురోభివృద్ధి దేశాభిమానులు, భాషాభిమానులు నగు ప్రజలపయి నాధారపడియున్నదనియు నుడివిరి.

అవలఁ బౌరుల యభిమతము నెఱవేర్చుచు కవిశేఖరులు తెలుఁగునఁగల "శ్లేష, హాస్యము," అనువిషయముఁ గూర్చి కొంతవఱకు ముచ్చటించినపిదప మహారాజశ్రీ డాక్టరు జొన్నలగెడ్డ మల్లపరాజుగారి యభివందనములతో సభ ముగింపఁబడెను.

'కళాప్రపూర్ణ'

శ్రీ జయంతి రామయ్యపంతులుగారి యభివందనము.

విద్వాన్- వెంపరాల సూర్యనారాయణశాస్త్రి.

శా. శ్రీమంతంబయి యాంధ్రభారతి విరాజిల్లంగ యావత్కళా
శ్రీమంతంబు జయంతివంశ మసిపించెఁ గాదె సుశ్లోకుఁడా
రామయ్యార్యుని విశ్వతోముఖకళాప్రాగ్భార రంగద్యశ
స్తోమోద్భూత 'కళాప్రపూర్ణ' బిరుదస్తుత్యార్థవద్వర్ణముల్.

సీ. పలుకుల రసము చిప్పిలఁగఁ బూర్వోత్తర
రామచరిత్రముల్ రచనసేసి
పుట్టువు సార్థకంబుగ సూర్యరాయని
ఘంటునిర్మాణభాగ్యంబు నెనసి
సరహస్యముగను భాషలు సర్వమును నేర్చి
సర్వజ్ఞుఁడను ప్రశంసను గడించి
గ్రామ్యవాదము తూల్చి గ్రాంథికాంధ్రసరస్వ
తికి నూత్నతేజ మత్తించి మించి,

గీ. జీవితం బాంధ్రసాహితీదేవిసేవ
కెనుబదేండ్ల వయస్సుననేని వెనుక
యంజవేయక యొసఁగు జయంతిరామ
యార్యుఁడు "కళాప్రపూర్ణుఁ"డం చనుట బ్రాఁతె?.

సీ. పరువంపు వయసునఁ బడసె బియ్యే బియెల్
బిరుద మాంగలకలాపరిచయమున
నటుపైని మాండలికాధికారమునఁ బ్రా
పించెఁ గలెక్టర న్బిరుదరాజ
మటు లక్ష్మి నేలుచు నిటు లాంధ్రసాహిత్య
పరిషజ్జనకుఁడను బిరుదమొందె
సంస్కృతాంధ్రములకు సరి కన్నడం బఱి
వము నేర్చి పొందె సర్వజ్ఞబిరుద

మిన్నిబిరుదులు దాల్చిన మిన్న రామ
యార్యునకు నాంధ్రవిశ్వ విద్యాలయము "క
ళాప్రపూర్ణ" మహాబిరుదప్రదాన
మాచరించుట దాఁ గీర్తి నందఁ గాదె.

చ. పుడమిపయిన్ నరాకృతిని బుట్టిననాఁటికె తాఁ గళాప్రపూ,
ర్ణుఁడగు జయంతి రామసుమనోవరు విశ్వకళాసదంబు నేఁ
డడరి 'కళాప్రపూర్ణ' బిరుదాంచితుఁ జేయుట యేమి గొప్పగా
నడుపుదు? నేఁటికేనియుఁ గనుంగొనినంకముల కే నుతించెదన్.

చ. దొరతనమున్ వహించె నృపతుల్ ప్రణుతింపఁగ నీతిచేధురం
ధరుఁడయి, తద్విధంబగు నుదారు లనేకులు లేకపోరు గా
కరయ సమస్తభాషల రహస్యములన్ గ్రహియించునట్టి నే
ర్పరి మఱి యన్యుఁ గాంచెదమె రామయపండితుఁ దక్క నెక్కడన్.

ఉ. ఈగతి వచ్చు నీబిరుదు లెల్ల నటుండఁగ సూర్యచంద్ర తా
రాగణముండు దాఁకను ధరన్ స్థిరమై విలసిల్లు "గ్రామ్యభా
షాగళపాశ" మన్బిరుదు సార్వజనీన మొకండు మున్నె లే
దా! గణుతింప రామయబుధాగ్రణి విక్రమ మెల్లఁ జాటుచున్.

ఉ. ఆంధ్రసరస్వతీహృదయమందలి సార మెఱింగి సూర్యరా
యాంధ్రనిఘంటుకర్తయయి యాంధ్రకృతుల్ రచియించి నిత్యనీ
రంధ్రయశంబు గాంచు మన రామయపంతుల కీయ సర్వమా
నాంధ్రసరస్వతీకవచ మన్బిరుదం బొకఁడే యొసంగినన్.

శా. మమ్మున్ దీవనసేయఁగాఁ దగు కళామాన్యున్ వయోవృద్ధు, స
త్యమ్మా సూక్తిగలాని, రామయబుధోత్తంసంబు నస్మాదృశుం
డెన్నై దీవన సేయఁగాఁదగును గా నీ వచ్చిరాయుష్యభా
గ్యమ్మున్ మాత్రమ కోరుకొందును దదీయాశీస్సులన్ గాంచఁగన్.

కీ|| శే|| కోకా వేంకటసుబ్బారావునాయుఁడుగారు.

శ్రీపీఠికాపుర సంస్థానమునఁ బెక్కుసంవత్సరములనుండియు దివాన్‌పదవిని వహించిన శ్రీ కోకా వేంకటసుబ్బారావునాయుఁడుగారాకస్మికముగ 31-3-40 తేదిని దివంగతులైరని వ్రాయుట కెంతయుఁ జింతించుచున్నాము. వీరు పరిషత్కార్యాలయము చెన్నపురినుండి కాకినాడ మార్చినది మొదలు మా కార్యనిర్వాహకవర్గమున సభ్యులుగానుండి పరిషత్కార్యనిర్వహణమున సహాయులైయుండిరి. వీరిభాషాభిమానమును గార్యదీక్షయు నందఱకుఁ దెలిసినవియే. భగవంతుఁడు వీరియాత్మకు శాంతినొసఁగుఁగాత !

అమాత్యస్మృతి.

విద్వాన్, పిసుపాటి విశ్వేశ్వరశాస్త్రి.

మ. పరమబ్రహ్మకృపావిశేషమునకున్ బాత్రుండు; ఛాత్త్రుండు బ్ర
హ్మఋషిశ్రేష్ఠునకున్ సమాశ్రితసమూహాభ్యున్నతిప్రాపణా
దరయుక్తుండు దయార్ద్రచిత్తుఁడు మహాధన్యుం డమాత్యుండు భూ
వరువిశ్వాసము చూఱఁగొన్నతఁడు సుబ్బారావు చేరెన్ దివిన్.

సీ. బ్రహ్మర్షివర్యుఁడన్ బ్రథితి నార్జించిన
రఘుపతి వేంకటరత్నసుజను
పీఠికాపురమహీభృద్వర్యు నాస్థాన
కవిరత్న మధురామకవివతంసు
ఎల్లదిక్కులఁ గీర్తివల్లి నల్లుకొనంగఁ
జేసిన లక్ష్మీనృసింహకవిని
సీతియుగంధరఖ్యాతి గాంచిన సుబ్బ
రావునాయఁడు మంత్రిరత్నభూష

గీ. మ్రింగినాఁడను నాయంత మేటి గలఁడె?
యనుచుఁ బొంగుచు నున్నాఁడ వరరె! నాల్గు
దినము లుండుము నిను మ్రింగుదిట్ట విక్ర
ముండు రాఁగలఁ డిది స్మరింపుము ప్రమాథి !

పోతనభాగవతము.

నిడుదవోలు వేంకటరావు, బి. ఏ.

సహజపాండిత్యకవితావిశారదుండై యాంధ్రదేశమునంతను భక్తిరస పారావారమున నోలలాడించిన పోతనమహాకవి తలంపునకుం దగులంగనే భాగవతమును మనస్మృతికి వచ్చుచున్నది. నేఁడు మనకు లభ్యమగుచున్న భాగవతమంతయుఁ బోతనకృతము కాకున్నను, గ్రంథమున విశేషభాగము రచియించినకవి పోతనయే యగుటచే నది పోతనభాగవతమని చెప్పుటలో నాశ్చర్యము లేదు. భాస్కరరామాయణమును, భాస్కరుఁడు కాక వేఱొక కొందఱుకవు లాగ్రంథమునందలి భాగములు రచియించినను, సంకఁ బ్రధానుఁడు భాస్కరుఁడే యగుటచే భాస్కరరామాయణమని లోకమున వాడుకకెక్కినట్లు సింగన, గంగన, నారయ మున్నగుకవులు భాగవతములోని కొన్ని స్కంధములు రచియించియున్నను, పోతనరచించిన భాగవతభాగము వానియన్నింటికన్న నన్నివిధముల మిన్నయగుటచే దానిని పోతనభాగవతమని మనవారు వాడుట సమంజసము కాకపోలేదు. ప్రస్తుతము ముద్రితమైన భాగవతమున నేయేభాగము లెవరెవరిచే రచియింపఁబడినవో, చదువరులకు సుగమమగున ట్లీక్రింద వివరించుచున్నాఁడను.

స్కంధముపేరు.		ఆశ్వాససంఖ్య.	గద్యపద్యసంఖ్య.	కవిపేరు.
1. ప్రథమస్కంధము.			529	పోతన.
2. ద్వితీయ	,,		289	,,
3. తృతీయ	,,		1055	,,
4. చతుర్థ	,,		977	,,
5. పంచమ	,,	1 ప్రథమాశ్వాసము	183	గంగన
		2 ద్వితీయ ,,	168	,,
6. షష్ఠ	,,		530	సింగన

7. సప్తమ	,,		482	పోతన
8. అష్టమ	,,		744	,,
9. నవమ	,,		735	,,
10. దశమ	,,	పూర్వభాగము	1730	,,
		ఉత్తర ,,	1342	,,
11 ఏకాదశ	,,		127	వెలిగందలనారయ
12. ,,			53	,,
			9005	

పై పట్టికఁ జూచిన తొమ్మిదివేల గద్యపద్యములుగల మహాభాగవతమున * వేయియఱువదియొక్క గద్యపద్యములుమాత్రమే యితరులు రచియించినట్లు స్పష్టమగుచున్నది. పైని గద్యపద్యములు ముద్రితమైనవానిలో నాశ్వాసాద్యంతముల ననుసరించియే కవిపేరును సంఖ్యయును వ్రాయఁబడినవి. కాని యిందుఁ గొన్ని విశేషములుగలవు.

1. ద్వితీయస్కంధమున నారదుఁడు బ్రహ్మోపదేశము చేయు సందర్భమున—

ఉ. అట్టి యనంతశక్తి జగదాత్మునినాభిసరోజమందు నేఁ
బుట్టి......... నామనంబునన్.

స్కంధము 2. పద్యము 93.

అనుపద్యము మొదలుకొని వెలిగందల నారయ చెప్పినకవిత్వమని ముద్రితమైనది. స్కంధాంతగద్య పోతనపేరనే కలదు.

---

* గంగన 351 గద్యపద్యములు
సింగన 530 ,,
నారయ 180 ,,
1061

7. సప్తమ	,,		482	పోతన
8. అష్టమ	,,		744	,,
9. నవమ	,,		735	,,
10. దశమ	,,	పూర్వభాగము	1790	,,
		ఉత్తర ,,	1342	,,
11. ఏకాదశ	,,		127	వెలిగందలనారయ
12. ,,			53	,,
			9005	

పైపట్టికఁ జూచిన తొమ్మిదివేల గద్యపద్యములుగల మహాభాగవతమున * వేయిన్నూటఱువదియొక్క గద్యపద్యములుమాత్రమే యితరులు రచియించినట్లు స్పష్టమగుచున్నది. పైని గద్యపద్యములు ముద్రితమైనవానిలో నాశ్వాసాద్యంతముల ననుసరించియే కవిపేరును సంఖ్యయును వ్రాయఁబడినవి. కాని యిందుఁ గొన్నివిశేషములుగలవు.

1. ద్వితీయస్కంధమున నారదునకు బ్రహ్మతత్త్వోపదేశము చేయు సందర్భమున—

ఉ. అట్టి యనంతశక్తి జగదాత్ముని నాభిసరోజమందు నేఁ
    బుట్టి......... నామచంబునన్.

స్కంధము 2. పద్యము 93.

అనుపద్యము మొదలుకొని వెలిగందల నారయ చెప్పినకవిత్వమని ముద్రితమైనది. స్కంధాంతగద్య పోతనపేరనే కలదు.

* గంగన 351 గద్యపద్యములు
సింగన 530 ,,
నారయ 180 ,,
1061

2. దశమస్కంధోత్తరభాగమున శ్రీకృష్ణుఁడు కేళీగృహమునందు సరసోక్తులాడుట యనుఘట్టమున—

సీ. కాటుక నెఱయఁగఁ గన్నీరు వఱదలై
కుచకుంభయుగళ కుంకుమముఁదడియ
........................పుష్పఁబోలె- 237

అను సీసపద్యము మొదలు స్కంధాంతమువఱకు వెలిగందల నారయకవి విరచితమని, ప్రాచీనపండిత లిఖితపుస్తకములయందుఁ జెప్పఁబడి యున్నదని గ్రంథపీఠికలయందుఁ దెలుపఁబడియున్నది.

క్రీ. శ. 1905 లో, ఆనందముద్రణాలయమువారి ముద్రణమున నా సందర్భమునఁ బుటయడుగున నీవిషయము తెలుపఁబడియున్నది. కాని క్రీ. శ. 1915 లో వావిళ్లవారు ప్రకటించిన భాగవతమునం దీవిషయ మాసందర్భమునఁ దెలుపఁబడియుండలేదు.

3. భాగవతమున నవతారికయందలి తొలిపద్యమును షష్ఠ్యంతములును శ్రీకృష్ణపరములుగానున్నను, స్కంధాద్యంతపద్యములు శ్రీరామాంకితములుగా నున్నవి. పంచమస్కంధమున గంగనయు, సింగనయు నాద్యంతములు కృష్ణపరముగానే చెప్పియున్నారు. వెలిగందల నారయ పోతనశిష్యుఁ డగుటచే నాద్యంతముల శ్రీరామపరముగాఁ జెప్పి యున్నాఁడు-

4. భాగవతకవుల గద్యములు-

పోతన :—

ఇది శ్రీపరమేశ్వర కరుణాకలిత కవితావిచిత్ర కేసనమంత్రిపుత్ర, సహజపాండిత్య పోతనామాత్యప్రణీతంబైన శ్రీమహాభాగవతమను మహాపురాణమునందు.........కథలుగల... స్కంధము.

గంగన :—

ఇది శ్రీసకలసుకవిజనానందకర బొప్పయామాత్యపుత్ర గంగనార్యప్రణీతంబైన శ్రీమద్భాగవతమహాపురాణంబునందు......కథలుగల పంచమస్కంధమున... నాశ్వాసము.

సింగన :—

ఇది శ్రీసకలసుకవిజనమిత్ర శ్రీవత్సగోత్రపవిత్ర కసువయామాత్యపుత్ర బుధజనప్రసంగానుషంగ సింగయనామధేయప్రణీతంబైన శ్రీమహాభాగవతపురాణంబునందు......కథలుగల షష్ఠస్కంధము.

వారయ :—

ఇది శ్రీపరమేశ్వరకరుణాకలితకవితావిచిత్ర కేసన మంత్రిపుత్ర సహజపాండిత్య పోతనామాత్యప్రియశిష్య వెలిగందల నారయనామధేయప్రణీతంబైన శ్రీమహాభాగవతంబను మహాపురాణంబునందు...... ద్వాదశస్కంధము.

ఇది మహాభాగవతప్రకృతముద్రితగ్రంథవివరణము.

పైని నేవివరించినరీతిని స్కంధాంతగద్యలయందు బమ్మెర పోతనామాత్యునిపేరు స్పష్టముగాఁ గానవచ్చుచున్నను, గ్రంథపాతములుగలుగుటకు, నాభాగములను వెలిగందల నారయాదులు పూరించుటకు నొకకథ యాంధ్రదేశమున మిక్కిలి వ్యాప్తిలోనున్నది. అది యిది :—

"ప్రస్తుతము వేంకటగిరి సంస్థానాధీశ్వరుల మూలపురుషుఁడైన భేతాళరెడ్డికి నేడవతరమువాఁడగు సర్వజ్ఞసింగభూపాలుఁడు పోతరాజుగారి కాలమున రాచకొండ సంస్థానమును బరిపాలించుచుండెను. అతఁడు స్వయముగఁ గవియు మహావిద్వాంసుఁడునై శ్రీనాథాది మహాకవుల సన్మానించినాఁడు. అతఁడు పోతరాజు భాగవతము నాంధ్రీకరించుచున్నట్లు తెలిసికొని యాగ్రంథము తనకుఁ గృతినిమ్మని కోరెను. కాని వైహికేచ్ఛావిముఖుఁడగు పోతన నరులకుఁ గృతినీయ నొల్లనివాఁడగుటచే నాతని కోర్కె నిరాకరించెను. సింగభూపాలుఁ డందులకుఁ గుపితుఁడై యాగ్రంథము పూర్తియైనవెనుక దానిని బలాత్కారముగఁ బోతనయొద్దనుండి గ్రహించి, భూమిలోఁ బాఁతిపెట్టించెను. అంతఁ గొంతకాలమునకుఁ బోతరాజు చనిపోయినవెనుక శ్రీరామచంద్రమూర్తి సింగమనాయనివారి భార్యకుఁ గలలోఁ గానిపించి, పాఁతిపెట్టియున్న భాగవతమును బైకిఁ

దీయవలయునని చెప్పి యంతర్హితుఁ డయ్యెను. ఆమెయు భర్తను బ్రార్థించి వెలికిఁ దీయుఁగ నందుఁ జాలభాగము శిథిలమయ్యెను. ఆశిథిలభాగమును వెలిగందల నారయాదులు పూరించిరి.”

విద్వద్రసికుఁడును, విద్వాంసుఁడు నగు సర్వజ్ఞసింగభూపాలచంద్రునికిఁ గళంకముఁగూర్చు నీయుపప్రథను దొలుత గ్రంథస్థముఁ గావించినవాఁడు కూచిమంచి తిమ్మకవి. ఈతఁడు పై లోకప్రవాదము నాధారము చేసికొని తన సర్వలక్షణసారసంగ్రహమున, తృతీయాశ్వాసమున రేఫ నిర్ణయప్రకరణమునఁ గడపటిభాగమునందు-

సీ. ఘనుఁడు పోతనమంత్రి మును భాగవతము ర
చించి చక్రికి సమర్పించునెడల
సర్వజ్ఞసింగమక్ష్మావరుం డది తన
కిమ్మని వేఁడిన నీకయున్న
నలిగి యాపుస్తకం బవనిఁ బాఁతించినఁ
జివికి యందొక కొంత శిథిలమయ్యెఁ
గ్రమ్మఱ నది వెలిగందల నారప
రాజును మఱి బొప్పరాజు గంగ
గీ. రాజు మొదలగు కవివరు లిద్దమెసఁగఁ
జెప్పి రాగ్రంథములయందె తప్పులొదవెఁ
గాని పోతకవీంద్రునికవితయందు
లక్షణం బెందుఁ దప్పదు దక్షహరణ!

3. ఆ. 266 ప.

తిమ్మకవి యీకీలిని వ్రాయుటకుఁగల కారణ మీకథ యతని యభిప్రాయములకుఁ దోడుపడుటయే యని తోఁచుచున్నది. పోతనభాగవతమున రేఫఱకారములకు మైత్రికూర్చెనని తిమ్మకవికి ముందు ముద్దరాజు

రామన యప్పకవి మున్నగులాక్షణికులు తమగ్రంథములందుఁ జెప్పిరి.* తిమ్మకవి యట్టిపూర్వలాక్షణికాభిప్రాయముల ఖండింపఁదలఁచినవాఁడగుటచే రేఫఱకారముల మైత్త్రిలేని పద్యములుమాత్రమే యుదాహరించి, యవి పోతనరచితభాగవతభాగములోనివే యనియు, రేఫఱకారమైత్త్రి గల స్థలములు శిథిలపూరణభాగములోనివనియుఁ జూపుటకు నీకథను గ్రంథస్థముగావించి యున్నాఁడని విజ్ఞులకుఁదోఁచకమానదు. ఏలయనఁగా

1. రేఫఱకార నిర్ణయము పదునొకొండవశతాబ్దినుండియే యనఁగా, నన్నయనాఁటినుండి నడలనారంభించినది. తిక్కనాది మహాకవులీ ప్రాససాంకర్యముఁ గావించియుండుటచేఁ బోతనాదిమహాకవులు దీనిఁ బాటింపలేదు. మఱియుఁ దిమ్మకవి చెప్పిన పోతనభాగవతభాగమునందే యిట్టిరేఫఱకారసాంకర్య మగపడుచున్నది. †కావునఁదిమ్మకవి పట్టుదలతో

---

*ఉ. బమ్మెరపోతరాజకృత భాగవతంబు కలంకఁబుగా
కిమ్మహి నేమిటంగొదువ రెంతయు నారసి చూడఁగా నరే
ఫమ్ముల లాలునం గలసి ప్రాసములై తనరారినం గదా
యిమ్ముల నాదిలాక్షణికు లెల్లరు మాని రుదాహరింపఁగన్.

(అప్పకవీయము ౨-284)

†వ. ఎఱుఁగడ లేఁడావధము
దరలఁడు
మెఱయఁడు
తెఱఁగున...... స్కంధము 7. పద్యము 202.

వ. పాఱఁడు శేదిదిక్కులకు
దూఱఁడు......
తీరఁడు
దాఱఁడు... స్కంధము 7 పద్యము 194.

పై యుదాహరణములు రెండును పోతనామాత్య రచితమని నిశ్శంకముగాఁ జెప్పఁదగిన సప్తమస్కంధమునుండి యుద్ధరింపఁబడినవి.

లేవని నిరూపించుటకుఁ బ్రయత్నము చేసియున్న ట్లీ క్రిందివిషయమువలన మనకు స్పష్టమగుచున్నది ‡

2. పోతనామాత్యుఁడు క్రీ. శ. 1400 ప్రాంతమువాఁడు. తిమ్మకవి క్రీ. శ 1750 ప్రాంతమువాఁడు. ఇరువురకును నడుమ మూఁడువందల యేఁబది యేండ్ల కాలము వ్యవధియున్నది. తిమ్మకవికి ముందెవ్వరును నీకథను గ్రంథస్థము గావించియుండలేదు. కవులెవ్వరును నందు ముఖ్యముగ శిథిలభాగములఁ బూరించిన కవియు, పోతనప్రియశిష్యుఁడునగు వెలిగందల నారయ దీనిఁగూర్చి యేమియుఁ దెలిపియుండలేదు. పోతన మునిమనుమలు కేసన మల్లనకవులు తమ దాక్షాయణీపరిణయమునఁ గాని, విష్ణుభజనానందమునఁ గాని, వారికిఁ బావమఱఁదియగు సజ్జరపు పేర యలింగకవి తన యొడయనంబివిలాసమునఁగాని యీవిషయముఁ దలఁప లేదు. మఱియుఁ దమపూర్వులలో మహాప్రసిద్ధుఁడగు పోతనఁగూర్చియు నాతని గ్రంథమును గూర్చియు నిట్టిప్రవాదములున్నచోఁ గవులగు తద్వంశీయు లెఱుఁగకుందురా? మఱియు భాగవతమువంటి మహాగ్రంథమున నిట్టిగ్రంథపాతములు శిథిలభాగపూరణములు గలిగినచో నవి లాక్షణికుల దృష్టిని నాకర్షించును. క్రీ. శ. 1490 ప్రాంతమువాఁడగు తాతంభట్టు తనకవిచింతామణియందు పోతనవిరచితభోగినీదండకము నుదాహరించియున్నాఁడు. అందీభాగవతవిషయము లేకుండుటచే నప్పటి కీకథ

‡ రేఫఱకారములఁగూర్చి తిమ్మకవి భాగవతము నాధారముగాఁ జేసికొని వ్రాసిన విమర్శనము విమర్శనీయమై యున్నది. పోతన యమకప్రాసప్రియుఁడు. కావున ప్రాసమునందట్టి యమకాశము గల్గినపు డనుప్రాసము వేయుట యాతనికి మక్కువ. ప్రాసయందుఁ దొలుత సాధురేఫము పయోగించిన సాధురేఫమునను, శకటరేఫముపయోగించిన శకటరేఫమునను ననుప్రాసము కొనఁబడ వ్రాసెనే గాని, పోతన రేఫశకటరేఫసాంకర్యము చేయని పట్టుదలతోఁ గాదు. ఈ క్రిందితిమ్మకవి చూపిన యుదాహరణమే పై నావాదమును సమర్థింపఁజాలియున్నది.

చ. తెఱచినవారి దైన్యమున వేసరునొందినవారి నిద్ర పై
మఱచినవారి సౌఖ్యమున మద్యము ద్రావినవారి భగ్నులై
పఱచినవారి సాధుజనభావకువారిని గావుమందు వా
చఱచినవారిఁ గామినులఁ జంపుటధర్మము గాదు ఫల్గునా. (సర్వల. 3 అ. పద్యము 268).

లేదనియే తలఁపఁదగియున్నది. ఆవెనుక నేఁటిదనుక మహాప్రామాణి కుఁడని పెల్లరచే నేకగ్రీవముగ నంగీకరింపఁబడుచున్నవాఁడును, క్రీ. శ. 1650 ప్రాంతమువాఁడునునగు నప్పకవి యీసంగతి నెత్తుకొననేలేదు. అప్పకవి కాలమునాఁటి కీకథ కెంతమాత్రము ప్రచారములేదని యీ తని గ్రంథముఁబట్టి స్పష్టముగా నిరూపింపవచ్చును.

నన్నయభట్ట నన్నెచోడ జనంబుల కావ్యములు లేఖకపాఠములచేఁ జెడిపోయెననియు, వికటకవులు కొన్ని వింతలు గల్పించి కవిజనాశ్రయ మునఁ గలిపినారనియు వ్రాసిన యప్పకవి, ఆంధ్రశబ్దచింతామణికొఱకు సారంగధరకథను గల్పించిన యప్పకవి కవిస్తుతి యందు సహజపాండిత్యుని గాఁ బోతన సంస్మరించిన యప్పకవి, పోతనగ్రంథముఁ గూర్చిన యపవాదమున్నచో దానిని దనగ్రంథమున సూచింపకుండ నుండునా?

మఱియు "బమ్మెరపోతరాజకృతభాగవతము సలక్షణమ్ముగా కిమ్మహినేమిటంగొఱుఁత" యని చెప్పినపుడు పోతనకృతభాగవతభాగమంతయు సమగ్రముగనున్నట్లే తెలియుచున్నదిగదా! ఇంకొక ముఖ్యవిషయము:—

అప్పకవికాలమునాఁటికి నాతనికి లభ్యమైన తాళపత్త్రగ్రంథములలో నీశిథిలభాగపూరణమే గలిగినచో, నప్పటికి 'ఇచటినుండి వెలిగందల నారయకవిత్వ' మని వ్రాయఁబడియున్నచో దాని నతఁడారీతిగనే యుదాహరించును.

అప్పకవీయము చతుర్థాశ్వాసమున ఆకారము నిత్యమైనందులకు ద్వితీయస్కంధమునందు,

ఉ. సర్వఫలప్రదాతయును, సర్వశరణ్యుఁడు, సర్వశక్తియున్
సర్వజగత్ప్రసిద్ధుఁడును, సర్వగుణుండునునైన చక్రి యీ
సర్వశరీరులున్ విగతసంగతిఁ జెంది విశీర్యమాణులై
పర్విన చో నథంబుగతి బ్రహ్మముదాఁ జెడకుండు నెప్పుడున్.

అని యుదాహరించియున్నాఁడు.

ఈపద్యము నేఁటిముద్రిత భాగవతమున ద్వితీయస్కంధము 210 పద్యముగానున్నది. ఇది వెలిగందల నారయకవికృతమని యప్పకవినాఁటి తాళపత్రములలో నున్నచో నదియాతఁడు వ్రాసియేయుండును. అట్లు వ్రాయకపోవుటచే నాకాలమున నీప్రవాదమే లేనట్లు స్పష్టమగుచున్నది.

కావున నీకథను సృష్టించినవాఁడు తిమ్మకవియే యని నాకుఁ బొడ కట్టుచున్నది.

ఇఁకఁ గథలోని ముఖ్యపురుషుఁడగు సింగమనాయనిఁ గూర్చి మనము తెలిసికొనిన నీగాథ కేవలకల్పితమనియే నిశ్చయమగుచున్నది.

పోతనామాత్యుని గ్రంథమును బలాత్కారముగఁ బాఁతిపెట్టించిన రాజెవ్వరు? సంస్కృతభాషామహావిద్వాంసుఁడై, మహీపాలుఁడై, రసార్ణవసుధాకర, సంగీతసుధాకరాదిశాస్త్రగ్రంథములు రచియించి, మల్లినాథునివంటి వ్యాఖ్యాతృచక్రవర్తికిఁ బ్రామాణికుఁడై, శ్రీనాథాది మహాకవులకుఁగూడఁ దన దర్శనము చేయునపుడు శారదాస్తవముఁ జేయించిన మహాప్రతిభాశాలి సర్వజ్ఞబిరుదాంకుఁడు. అట్టి మహాప్రభు విట్టి పనిచేయుననుట నమ్మఁదగినదిగా నుండలేదు. రాజులెవ్వరైన కృతులను ఖిలముగాకుండ నాకవిచేఁ గాకున్న మఱియేరిచేనైన కృత్యాదులైన వ్రాయించి, తమ పేరు గ్రంథములలో శాశ్వతముగ నుండునట్లు చేసికొందు రే కాని యీవిధముగ గ్రంథమును ఖిలముగావింపఁజూతురా? మఱియు సింగమనాయనివారు కవులను సన్మానించెడువారేకాని వేఱుకాదు. మల్లినాథసూరికిఁ గనకాభిషేకసత్కారముఁ గావించిన దీప్రభువే! శ్రీనాథుని యాంధ్రకవితకు నలరి యాతని సన్మానించిన దీమహారాజే! ఆంధ్రకవితయం దత్యంతాభిమానముగలిగి దైవభక్తిపరాయణుఁడై సర్వజ్ఞుఁడగు నిట్టి రాజకవిపండితగ్రామణి యిట్టి యకార్యము చేసెననుటయే దురూహ్యముగ నున్నది.

ఈవఱకు భాగవతపీఠికాకర్త లెవ్వరును నీకథను నమ్మఁదగినదిగా నుండలేదనియే వ్రాసిరి. దీనికిఁదోడు గ్రంథములోని కవితారీతిని నాథా

రముగఁ జేసికొని యీకథను నిలువఁబెట్టుటకుఁ బ్రయత్నములు జరిగినట్లు కానవచ్చుచున్నది. అవిధమును గూర్చెము విమర్శించిన నిజము తేలును.

ప్రస్తుతము మనకు ముద్రితభాగవతములలో దశమస్కంధము పూర్వభాగమునఁ గుచేలోపాఖ్యానమున్నది ఇది పూర్వోక్తప్రకారము దశమస్కంధోత్తరభాగమున 237 వ పద్యమునుండి వెలిగందల నారయ కవిత్వమని యనుకొన్నచోఁ గుచేలోపాఖ్యానము నారయకవిత్వముగా నేర్పడుచున్నది. కుచేలోపాఖ్యానము, చిరకాలమునుండి గజేంద్ర మోక్షము, రుక్మిణీకల్యాణము మొదలగువానివలె నిత్యపఠనపాఠనవ్యవ హారములలోనున్నది. కవితావిషయమున నిది పోతనకృతముకాదని యం గీకరించినచోఁ బైవ్రాత సత్యమగునేమో? పోతనకృతముకాదని యాం ధ్రదేశమున నెవ్వరు ననఁజాలరు. పోతనకవిత గావుననే నేఁటికి బాల బాలికల నాలుకలయందుఁ దాండవమాడుచున్నది.

పోతనకవనరీతి ప్రథమాదిచతుష్కమునం దొకరీతిగను, యాపై నొకరీతిగను నుండుటకుఁ గారణము ద్వితీయస్కంధమునుండి చతుర్థస్కం ధమువఱకును వెలిగందల నారయ పూరణమనియు, దశమస్కంధోత్తర భాగము నల్లయనియుఁ గొందఱు చెప్పుచున్నారు. భాగవతములోని తొలినాలుగైదుస్కంధములు భగవత్తత్త్వప్రతిపాదకములు. సప్తమస్కం ధమునుండి దశమస్కంధాంతము, కడమభాగము భగవద్భక్తిప్రతిపాదక ములు. భక్తిరసావేశమున గ్రంథము రచియించిన పోతరాజు భగవద్భక్తి ప్రతిపాదకములగు ఘట్టములలోఁ దన్మయుఁడై కవితారచనఁ గావించి నాఁడు. ఆ కవిత శృంగారభక్తిరససమ్మిళితమై పొంగిపొరలుచున్నది. తాత్త్వికవిషయవివేచనముఁ గావించునపుడు సమతలమునఁ బారు జీవ నదివలె శాంతమై యొప్పుచున్నది. కావునఁ గవితారీతిని నీకథ సమర్థిం చుటయుఁ బొసఁగకున్నది.

మన యాంధ్రభాషయందుఁగల మహాగ్రంథములలో భారత భాగవతరామాయణములు ముఖ్యములు. ఈమహాగ్రంథముల నొక్కరు

రచియించుట సాధారణముగాఁ గష్టమగుటచే నాంధ్రమున నీగ్రంథములనేకకవులచే రచితములై యున్నవి. భారతము మువ్వురు కవులచేతను, భాగవతము నలువురుకవులచేతను, రామాయణ మైదుగురుకవులచేతను రచియింపఁబడుట మన మెఱింగినదియే. పోతన భాగవతమును రచియింపఁదలఁచుఁగొని తాను గ్రంథరచనకుఁ బ్రారంభించి, తొలి నాలుగు స్కంధములు రచించి, యావెనుక భక్తిరసప్రధానములగు సప్తమాష్టమనవమదశమస్కంధములఁ దానే రచియింపఁదలఁచి, మధ్యస్కంధములలోఁ బంచమము గంగనకు, షష్ఠము సింగనకు నిచ్చి రచియింపుఁడని చెప్పి యుండవలెను. లేనియెడల సింగన కృత్యాదితోఁ బ్రారంభించుట పొసఁగదు. గంగన కృత్యాది వ్రాసికొనకపోయినను గద్యయం దాతనిపేరుండుటయుఁ గవితారీతి భాగవతకవులందఱికంటె న్యూనముగనుండుటయుఁ దొలినుండి వేఱుపడుచుండుటచే నదియు సింగనరీతిని స్కంధము తొలినుండి ప్రారంభించినాఁడని తెలియఁదగియున్నది. సింగనగ్రంథమున 'భాగవతనైష్ఠికుఁడైనవాని' యని పోతరాజుఁగూర్చి వ్రాసినవాక్య మాతఁ డప్పటికి (పోతరాజు) భాగవతరచనానైష్ఠికుఁడై యున్నాఁడని మనకుఁ దెలియుచున్నది దశమస్కంధాంతమునకు వచ్చుసరికిఁ బోతనకుఁ జాలకాలము పట్టుటచే నేకాదశద్వాదశస్కంధములఁ దనశిష్యుఁడగు వెలిగందల నారయకు నొసఁగియుండును. నారయ, పోతరాజు మరణించినవెనుకనైన నీరెండుస్కంధములు రచియించియుండవచ్చును. గ్రంథరచనాక్రమము ననుసరించి చూడఁగా నీరెండవపక్షమే సమంజసముగ నున్నట్లు తోఁచుచున్నది. ఏలయనఁగా- పోతనరచితభాగవతము శ్రీధరవ్యాఖ్య ననుసరించి యద్వైతపరముగ రచియింపఁబడినది. వెలిగందల నారయరచనము విశిష్టాద్వైతపరముగ రచియింపఁబడినది. పోతనకాలముననే రచియింపఁబడిన నాతఁ డట్లు వ్రాసియుండఁడుగదా! అతఁ డిట్లు భాగవతముఁ బూర్తి గావించి, శిష్యుఁడుగావున నాగ్రంథమును వ్యాప్తిలోనికిఁ దెచ్చియుండవలెను. చారిత్రకముగఁ బై విషయముఁ బరిశీలింప నిది భాగవతరచనాక్రమముగాఁ గన్పట్టుచున్నది.

గ్రంథరచనాక్రమము ననుసరించినను పైకథ యాధారరహిత మని యసందర్భమనియుఁ దేలుచున్నది. గ్రంథమంతయుఁ బొంతిపెట్టఁబడినచో పంచమ షష్ఠములు నేకాదశద్వాదశములు తొలినుండి చివరవఱకునుఁబోయినవా? ద్వితీయస్కంధమునుండి చతుర్థస్కంధము చివరవఱకును నావెనుక దశమస్కంధోత్తరభాగమునుండి తుదివఱకు శిథిలమై యాముందటిభాగములుమాత్రమే బాగుగనున్నవా? స్కంధములు విడదీయించి యేస్కంధమున కాస్కంధము పొంతిపెట్టించినారా? పట్టుపట్టినట్టులీయీభాగములనుమాత్రమే ఖలముగావించి, తక్కినవి నిలుపుదమని యాక్రిము లేమైనఁగూడఁబలుకుకొనినవా? ఆపైనీభాగవతము ప్రస్తుతము మనకుఁ గన్పట్టురూపమునఁగూర్చినవా రెవ్వరు? ఈవిధముగ నూహాసంజనితములగు చిత్రాతిచిత్రములగు ప్రశ్నలెన్నియేని యీసందర్భమున బయలువెడలును. ఇవి జవాబులేని ప్రశ్నలు. గ్రంథరచనాక్రమము ననుసరించిచూడఁ బోతనకాలమున వేఱ్వేఱుకవులచే నాయాభాగములు రచియించుటకుఁ బ్రారంభింపఁబడెననియు నిర్ణయించుట సమంజసము. కవిజీవితకారుని యభిప్రాయము నిదియే.

ప్రథమాది స్కంధములయందుఁ బోతనకవితారీతిని నిరూపించుటకు మనకు సుపరిష్కృతమైనభాగవతము కావలసియున్నది. ప్రస్తుతము ముద్రితమగు భాగవతము పెక్కుప్రక్షిప్తములతోనిండి ప్రమాణము గాకయున్నది. గ్రంథావతారికనుండి మచ్చునకుఁ గొన్నియుదాహరణముల నిచ్చెదను.

(1) అవతారికయందు భారతీస్తుతిరూపములగు మూఁడుపద్యములలో రెండు ప్రక్షిప్తములు. అందలి 'అంబ నవాంబుజోజ్జ్వల' అను పద్య మారణ్యపర్వమునఁ గలదు.

(2) ఇమ్మనుజేశ్వరాధముల కిచ్చి పురంబులు వాహనంబులున్, సొమ్ములుఁగొన్నిపుచ్చుకొని, చొక్కి శరీరమువాసి, కాలుచే సమ్మెటవేటులం బడక సమ్మతి శ్రీహరి కిచ్చిచెప్పె నీబమ్మెర పోతరా జొకఁడు భాగవతంబు జగద్ధితంబుగన్,

ఇదియును ప్రక్షిప్తమే. ఇది భాగవతమున 13 వ పద్యము. ఆపట్టున (12) వచనము, (13) ఇమ్మనుజేశ్వరాధము లనుపద్యము, ఆవెనుక 14, 15 పద్యవచనములు. (12) వచనమునఁ దుది "దక్షుండనై" అను నుత్తమపురుషాసమాపకక్రియతో "(13) చెప్పె నీబమ్మెరపోతరా జొకఁడు భాగవతము జగద్ధితంబుగన్" అను ప్రథమపురుషక్రియగలవాక్య మన్వయించుటలేదు. ఆపై యన్వయము సరిపెట్టుటకైన, నింకను శ్రీరామచంద్రమూర్తి దర్శనము నొసంగుట భాగవతము రచియింపుమని యాజ్ఞనొసంగుట మున్నగు నవతారికాభాగము ముందుండఁగనే 'భాగవతముఁ జెప్పె'నని వ్రాసినపద్య మన్వయింపకుండనున్నది. కావున దీని దరువాతివా రెవ్వరో చేర్చియుందురు. ఇప్పు డున్నచోట నస్థానపతితమై యున్నది.

3. పుట్టంబుట్ట శరంబునన్ మొలవ నంభోయాన పాత్రంబులన్ మెట్టన్.

పైపద్యమున, 'పుట్టంబుట్ట' అనఁగా వాల్మీకినిగాననియు 'శరమ్మునన్ మొలవ' అనఁగా స్కంధుఁడను, కుమారస్వామిని గాననియు, అంభోయానపాత్రంబులన్ మెట్టన్ అనఁగా వ్యాసుఁడనుగాననియుఁబోతన చెప్పుకొనినాఁడని, యర్థమని చెప్పుచున్నారు. కొందఱీయర్థము సమంజసముగ లేదనినారు. దీనికి వేఱుపాఠమైన గ్రంథమం దుదాహరింపఁబడలేదు. కొన్ని తాళపత్ర ప్రతులయందు, పుట్టన్, పుట్టశిరంబునన్ మొలవ, నంభోయాన పాత్రంబులన్ మెట్టన్.

పుట్ట, శిరంబున మొలచునట్లు పుట్టలేదు. అనఁగా వాల్మీకినిగాను, వ్యాసుఁడనుగాను, మానుషాతీత కవితాశక్తి సమన్వితులును, భగవదంశ సంభూతులును నగు వాల్మీకి వ్యాసాదులవంటివాఁడను గానని భావము. పోతన కుమారస్వామి ప్రశంసచేసినట్లు కానవచ్చుచున్నను నాతఁడు షట్ఛాస్త్రములకు మాత్రమే యధిష్ఠానదేవత యగుటచేతను ప్రస్తుత

ము కవితావిషయమే యగుటచేతను నా పైవచనము * నందు వాల్మీకి వ్యాసులను మాత్రమే స్తుతించినాఁడని స్పష్టమగుచున్నది.

ఇట్టిపట్టులు భాగవతమునందుఁ జాలఁగలవు. ఇవి గ్రంథపరిష్కారణావశ్యకతను వ్యక్తము చేయుచున్నవి.

భాగవతము తొలుత క్రీ. శ. 1848 సంవత్సరమున ముద్రింపఁబడినది. తరువాత గ్రంథముల కన్నిటికి నిదియే యాధారమైనది. బమ్మెర పోతన జన్మస్థలవివాదమునకేమి, కాలనిర్ణయమునకేమి గ్రంథపాఠ వివేచనమునకు నిదియె మూలము. ముద్రణకర్తలగు శ్రీ పురాణము హయగ్రీవ శాస్త్రులవారప్పటికిఁ దమకుఁగల సాధనసంపత్తితో నొక పీఠికను వ్రాసియున్నారు. వా పీఠికయందు గ్రంథపాఠాది వివేచనమునందీ సింగభూపాలుని కథ లేదు. పోతనయే యింతటి మహోత్తమభగవత్తత్త్వభక్తిభావ సంపూర్ణమగు మహాగ్రంథము జానపదులకుఁ జిక్కిన నది పాడగునని దానిని దేవతార్చనపుఁ బీఠమునందిడి పూజించుచుఁ దన యవసానకాలమున నది తనకుమారుఁడగు మల్లనకుఁదన భాగవతము సంగతిఁ జెప్పెననియు నంత మల్లన యాగ్రంథముఁదీసి చూడఁగా నందు కొంతఖిలమైయుండుటకుఁ జింతించుచుండఁగాఁ బోతన మల్లనకు స్వప్నమునందగపడి శిష్యుఁడగు నారయను శిథిలభాగములు పూర్తిచేసి వ్యాప్తము చేయుమని యాజ్ఞ ఇచ్చెననియు నందు వ్రాయఁబడియున్నది.

తిమ్మకవికాలమున కీకథ పైరీతిగ వాడుకలోనుండిన నతఁడు సింగభూపాలప్రస్తావము తెచ్చియుండఁడని నా యభిప్రాయము. తిమ్మకవి కాలమునకుఁ దర్వాతి తాళపత్ర గ్రంథములలో రెండుచోటుల నిచ్చట నుండి వెలిగందల నారయ కవిత్వమని వ్రాయఁబడియున్నది. దీనికిఁ గారణము తిమ్మకవి తనగ్రంథమున నావిషయము చెప్పియుండుటచే

* వచనమున వాల్మీకి, వ్యాసుని, బాణమయూరులను, కాళిదాసును, భారవిమాఘులను, నన్నయ తిక్కనలను క్రమముగాఁ జేర్కొనినాఁడు. పైపద్యమున కవితావిషయప్రసక్తమైనదని మనకుఁ దెలియుచున్నదిగదా!

నని స్పష్టమగుచున్నది. తిమ్మకవికి ముందున్న తాళపత్ర ప్రతులలో నీవిషయము లేనట్లు అప్పకవి యుదాహరించిన పద్యమునుబట్టి తేలుచున్నది. మఱియు హయగ్రీవశాస్త్రిలవారు తామిరువది ప్రతులు భాగవతముద్రణ సమయమున సేకరించితిమనియు, నందీవిషయము కానరాలేదనియు నీకథ తెలిసినవెనుక మఱికొన్ని ప్రతులనుజూచిదీనిని గ్రంథమునందు చెలకొల్పితిమనియుఁ బీఠికయందు వ్రాసియున్నారు. చూ. పు. 3-4

ఇంతియేకాదు ఆంధ్రసాహిత్యపరిషద్భాండాగారమునఁగలఁ ప్రాచీనతాళీదళసంపుటములలో నెచ్చటనుండి వెలిగందల నారయకవిత్వమను మాటలు లేవు* కావునఁ దాళపత్రగ్రంథముల ననుసరించినను బైకథ కల్పితమనియే నిర్ణయింపనగును.

షష్ఠస్కంధము నేకాదశ ద్వాదశస్కంధములును దొలుతనుండి రచనాక్రమమున భాగవతమునుండి వేఱుపడుటచే దానితరువాతివారు తిరిగి వానిని రచియించిరి. షష్ఠస్కంధము సింగయయేగాక కవులషష్ఠము శృంగారషష్ఠము అనుపేర నంది మల్లయ ఘంట సింగయకవులు తెలిఁగించిరి. అది యిప్పుడు కానరాదు. అప్పకవీయమునను సర్వలక్షణసారసంగ్రహమునను దీనియందుండి లక్ష్యము లుదాహరింపఁబడినవి. హరిభట్టారకుఁడు షష్ఠస్కంధమేగాక ఏకాదశ ద్వాదశస్కంధములనుగూడ రచియించియున్నాఁడు. ఇవి యముద్రితములైనను మనకు లభ్యములగుచున్నవి.

పైకథలను గల్పించుట కేదేని యాధారమున్నయెడల నది వెలిగందల నారయ యేకాదశ ద్వాదశస్కంధముల వలననేయని సందేహించుచున్నాఁడను. తక్కిన స్కంధములన్నింటికన్నను నీస్కంధముల వ్రాతప్రతులు మిక్కిలి తాఱుమాఱైనవి. ఆనంద ముద్రణాలయమున క్రీ. శ. 1905 లో ముద్రింపఁబడిన భాగవతమునకుఁ గీర్తిశేషులు దేవపెరుమాళ్ళయ్యగారు వ్రాసిన విషయములఁజూచిన నిదిస్పష్టమగును.

---

*చూడుఁడీ ఈక్రిందిసంఖ్యగల తాళపత్రప్రతులు. 646, 728, 1191, 1201 1317, 1318, 1583, 1614, 1648, 2645.

అన్నిస్కంధములకుఁ గలవుగాని, ఈస్కంధములకు సరియగు మాతృకలు వారికి దొరకలేదనియు, దొరకినవన్నియు నొకదానితో నొకటి సరిపోవక దోషభూయిష్ఠమై యున్నవనియుఁ గొన్ని పాఠములు పండితులు మూలానుసారముగ లేమిని మార్చి వ్రాసియుండురనియు నవి శోధనమున కభేద్యవ్యూహమును దాల్చియున్నవనియు వ్రాసినారు. చూ. 3-4 పుటలు. వారియూహకును నాధారము లేకపోలేదు. హరిభట్టారకుఁడు రచించిన యేకాదశ ద్వాదశ స్కంధములను వెలిగందల నారయ రచించిన యాభాగమును బరీక్షించినచో మనకీవిషయము స్పష్టమగును. వెలిగందల నారయ పోతరాజు శిష్యుఁడగుటచే క్రీ శ. 1460 సంవత్సరప్రాంతము వాఁడు. హరిభట్టారకుఁడు క్రీ శ. 1530 సంవత్సర ప్రాంతమువాఁడు. నారయగ్రంథ మేకారణముచేతనో క్రిమిదష్టమైపోఁగా హరిభట్టారకుఁడా యీభాగములను తనవిగాఁ బూరించినట్లున్నది.

మచ్చునకు వెలిగందల నారయకవి.

మ. విదితుండై సకలామరుల్గొలువ నుర్వీభారమున్మాన్పి దు
ర్మద సంయుక్త వసుంధరాధిపతులన్మర్దించి కంసాదులన్
తుదిముట్ట న్వధియించి కృష్ణుఁడతిసంతుష్టాత్ముఁడై యున్న చో
యదుసైన్యంబులు భూమిఁ మోవఁగ ననహ్యంబయ్యె నత్యుగ్రమై.

మ. విదితుండై సకలామరుల్ పొగడ నుర్వీభారము న్మాన్పి దు
ర్మదసంయుక్త వసుంధరాధిపతులన్మర్దించి కంసాదులన్
దుదిముట్ట న్వధియించి కృష్ణుఁడతి సంతుష్టాత్ముఁడై యున్నచో
యదుసైన్యంబులు భూమిలోన నవిషహ్యంబయ్యె నత్యుగ్రతన్.

గద్యములకు

పైవిషయమేదేని భాగవత శిథిలపూరణ కథకుఁ బీజమై యుండునేమో? ఇవియన్నియుఁ దరువాతివారు పోతన కంటఁగట్టియుందురు. వేయేల! స్పష్టముగా మనకు నగపడుచున్న సింగనాదుల గద్యములు కూడ పోతనయందలి భక్తిచేఁ దరువాతివారు పోతన గద్యములను స్కం

ధాంతమునఁ జేర్చి వ్రాసినారు. ఇట్టిపట్టులెన్నియేని తాళపత్రగ్రంథములఁ గలవు. అవి సుపరిశీలితములై పోతన భాగవతభాగము ప్రకటితమైన విజ్ఞులు వానినిజమెఱుఁగఁ గలుగుదురు పైవిషయములఁగూర్చి కొన్ని ముఖ్యాంశముల నిటఁ జూపుచున్నాను

1. భాగవతమును సర్వజ్ఞసింగమ భూపాలుఁడు పాఁతిపెట్టించెనను కథ కేవలముకల్పితమైయున్నది. తాతంభట్టు, ముద్దరాజు రామన, అప్పకవియుఁ బోతనవంశస్థులగు కవులును దీనిని దమగ్రంథములలోఁ జెప్ప లేదు. కూచిమంచి తిమ్మకవి కాలమువఱకు నట్టిప్రవాదమే లేదు. తిమ్మకవి పోతనయందలి భక్తిచే నాతనిగ్రంథము సలక్షణమని నిర్ధారణ చేయుటకుఁ గల్పించినదే కాని వేఱుకాదు. ఈపట్టునఁ దిమ్మకవి యభిప్రాయములును విమర్శనీయములు.

2. భాగవత గ్రంథరచనాక్రమమును గవితారీతిని బరిశీలించినను, ప్రాచీన తాళపత్రగ్రంథములు పరిశోధించినను నీవిషయము నిశ్చితమగుచున్నది.

3. భాగవత రచనయందుఁ బాల్గొన్నకవులు గంగన, సింగన, నారయలును బమ్మెరపోతనయు సమకాలికులు. కడపటి రెండుస్కంధములు రచియించిన నారయ భాగవతము ప్రస్తుతము మనకు నగపడురీతినిఁ గూర్చెనని యూహింపఁ దగియున్నది.

4. ప్రథమ ముద్రణ భాగవతము తరువాతికిఁ గొంతయాధారమైనది. గ్రంథపరిష్కరణము క్రమముగ లేకపోవుటచే లోకప్రవాదముల నాధారముచేసికొని పండితులు గ్రంథపరిష్కరణమునకు నారంభించి గ్రంథముద్రణము సాగించిరి. దీనివలన పోతనభాగవత స్వరూపము కొంతమఱుఁగు పడినది.

5. పోతన విరచితమగు భాగవతభాగము-8 స్కంధములు, ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ, సప్తమ, అష్టమ, నవమ, దశమములు, గంగన

విరచితము పంచమము, సింగన విరచితము షష్ఠస్కంధము, ఏకాదశద్వాదశములు వెలిగందల నారయకవి విరచితములు. పోతనభాగవత భాగము సంశోధితమై,సంగ్రథితమై,సప్రమాణమగు పాఠములతోఁ బరిష్కరింపఁబడి ప్రకటింపఁబడినచోఁ బోతనదివ్యమూర్తి మనకుఁ బ్రత్యక్షము కాఁగలదని విన్నపము.

బొంకేది?

ఉభయభాషాప్రవీణ-మల్లాది సత్యనారాయణశాస్త్రి.

సాహిత్యవిశారద బ్రహ్మశ్రీ కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రిగారు శ్రీయాన్ధ్రసాహిత్యపరిషత్పత్త్రికయందు "అభిజ్ఞానశాకుంతలము ప్రథమాఙ్కమున నాకుఁగలిగిన సంశయములని" కొన్నివిషయములను వెల్లడించుచు వీనికి సమాధానము విన నభిలషించుచున్నాఁడనని తమయుద్దేశ్యమును వెలిపుచ్చిరి. కవిసార్వభౌముఁడు తననాటకనాయకుఁడగు దుష్యంతునిచే రాజభావము మఱుఁగుపఱుప యత్నించెను. కాని మఱుఁగుపఱుపలేదు. ఆపనియేల చేసెనో యని శాస్త్రిగారి సంశయము.

శాస్త్రిగారి యుపన్యాసములను జూచి నా కీయభిప్రాయము పొడకట్టుచున్నది. నిజముగ వారి కిందు సంశయము పుట్టి నివర్తింపశక్యము కానంతటిదై యుండునా యనియు, నట్టిది యొక సంశయమును ప్రశ్నకల్పించి మాబోఁటి విద్యార్థులవాఙ్ముఖమున కొకయవకాశము చూపి, మావలన నాసమాధానమును రాఁబట్టుకొని మాకొక గొప్ప స్థానమిప్పింపఁదలఁచుటయే కాని వేఱుకాదనియును; ఏలయనిన శాస్త్రిగారు చిరకాలము సాహిత్యసంస్థయం దుండి, యనేకమహావిద్వాంసులతో సహవాసముసలిపి, ప్రస్తుతము విశ్రాంతిఁదీసికొనుచు మనదేశముననేగాక పాశ్చాత్యదేశములందును నాటకరాజమని యెన్నఁబడు నభిజ్ఞానశాకుంతల

మును గుఱించి చిన్నదిగాని, పెద్దదిగాని సంశయము కలిగియుండుట యసంభవమని కాని, వారియుద్దేశ్యముమాత్ర ముదారము నభిరామమునై యున్నదనుటలో సందేహము లేదు. లోకములోఁ దలిదండ్రులు గాని యుపాధ్యాయుఁడుగాని పిల్లవాని కేదోయొక మాట ప్రస్తావము మీఁద సమాధానము చెప్పుటయం దభిలాషఁ గల్పించువిధము నాకీవట్టున గోచరించుచున్నది. ఇట్టివానికి సమాధానము వ్రాయఁ బూనుటవలనఁ గాళిదాసుగారి "మందః కవియశః ప్రార్థీ గమిష్యా మ్యుపహాస్యతామ్" అను శ్లోకతాత్పర్యము నకు గుఱియగుదునేమోయని సందేహించుచు నదియుఁ గొంత మేలే యను సాహసముతో నీపనికిఁ బూనుకొనుచుంటిని.

పై ప్రశ్నమువిషయమై కాళిదాసుగారి కుమారసంభవము పంచమసర్గములోని "అథాజినాషాఢధరః ప్రగల్భవా గ్జ్వలన్నివ బ్రహ్మమయేన తేజసా వివేశ కశ్చి జ్జటిల స్తపోవనం శరీరబద్ధః ప్రథమాశ్రమో యథా" యనునది మొదలు చివరవఱకు నుండు శ్లోకములును జ్ఞప్తియందుంచుకొనఁదగినవి. అవియు హైమవతి చేయు కఠోరతపములకు సంతసించి యడిగిన వరమీయఁ బ్రసన్నుఁడు గాఁ దలంచిన పరమశివుఁడు కైతవముతో బ్రహ్మచారియై వచ్చి యాడిన మాటలుగఁ గవిశిఖామణి సంఘటించెనుగాన శాస్త్రిగారికిఁ బ్రశ్నింపఁదగినవియై యుండును- వానికి సమాధానముగ "అసోఢా తత్కాలోల్లసదసహ భావస్య తపసః కథానాం విస్రంభే ష్వథ చ రసిక శ్శైలదుహితుః. ప్రమోదం వో దిశ్యా త్కపటవటువేషాపనయనే త్వరాశైథిల్యాభ్యాం యుగప దభియుక్త స్స్మరహరః" అను శ్లోకతాత్పర్యము స్మరింపవచ్చును. కానఁ బరమేశ్వరుఁడు పార్వతినివలె దుష్యంతుఁడు శకుంతలను గొంచెము ఛలించెననిన దోషమేమి? అట్టి పరమశివుఁడు ప్రకృతనాటకకథానాయకునితో నుపమింపఁదగును.

అయినను "కన్యా వరయతే రూపం, మాతా విత్తం, పితా శ్రుతమ్, బాంధవాః కుల మిచ్ఛంతి, మృష్టాన్న మితరే జనాః" అనునట్లు సాధారణముగఁ గన్యలకు నితరైశ్వర్యములకంటె వరునిసౌందర్యమే హృదయాకర్షక మని తెలియుచున్నది. ఈమహాకవి తనకుమారసంభవము పంచమసర్గములోఁ బార్వతితో మాయావటు వన్నట్లు "వపుర్విరూపాక్ష మలక్ష్యజన్మతా దిగంబరత్వేన నివేదితం వసు- వరేషు యద్బాలమృగాక్షి మృగ్యతే తద స్తి కిం వ్యస్త మపి త్రిలోచనే"యని పరమేశ్వరుని వరణీయతానర్హునిగఁ జేయ నీయభిప్రాయమునుగూడ వివరించియున్నాఁడు. కనుకఁ గన్యామానసాకర్షణమునకు మిగిలిన వైశ్వర్యాదులకంటె వరునిరూపమే యెక్కుడని తెలియుచున్నది. మాతాపితృబాంధవాదులు కోరు వరునివైశ్వర్యాదులకంటె ఫలభోక్త్రియగు కన్యక గోరు వరునిరూపవయస్సౌశీల్యాదులు ప్రధానములు-కనుకనే ప్రకృత నాటకములో దుష్యంతుని కణ్వాశ్రమద్వారప్రవేశమునకంటె ముందుగనే మహాకవి "రాజా—(స్తోక మన్తరం గత్వా)తపోవనవాసినా ముపరోధో మాభూత్-ఏతావత్యేవ రథం స్థాపయ. యావ దవతరామి॥ సూతః। ధృతాః ప్రగ్రహాః. అవతర త్వాయుష్మాన్. । రాజా, (అవతీర్య) సూత! వినీతవేషేణ ప్రవేష్టవ్యాని తపోవనాని నామ. ఇదం తావ ద్గృహ్యతామ్. (సూతస్య ఆభరణాని ధను శ్చోపనీయ.) సూత యావ దాశ్రమవాసినః ప్రత్యవేక్ష్య అహముపావర్తే తావ దార్ద్రపృష్ఠాః క్రియన్తాం వాజినః"అను నీవాక్యములచేత రాజును వినీతవేషస్వీకారమిషచేత జన్మలభ్యసౌందర్యాదులను గనఁబఱచి శకుంతలచే వలపింప నెంచినట్లు వ్యక్తమగుచున్నది. మఱియుఁ బాత్రౌచితికి నచటి మెఱఁగినవారి యెదలోఁ దనవినయసంపదను నెఱుఁగనివారి యెదలోఁ దన స్వభావ మధురాకృతి దర్శనము వలననే యెవరా యాతఁడను నాశ్చర్యచకితభావమును నెఱుకపఱుపను, బాదుకొలుపను, దుష్యంతునిచే నాడంబరరహితవేషస్వీకారము కవి మహాశయునిచే

జేయింపఁబడెనని యెన్నఁదగును. కనుకనే "ప్రియంవదా (జనాంతికమ్) అనసూయే కోను ఖలు ఏష మధురగంభీరాకృతిః చతురం ప్రియ మాలపన్ ప్రభావవానివ లక్ష్యతే." యని మహాకవి స్వభావముగ్ధలగు తాపసకన్యలచే భ్రూవిలాసానభిజ్ఞప్రీతిస్నిగ్ధనయనములచే దుష్యంతహృదయము త్రాగఁబడినదని చెప్పియున్నాఁడు. ప్రథమముననే తాపసకన్యలకు నితఁడు దుష్యంతుఁడని స్ఫురింపలేదు. అట్లుకానిచో "కోను ఖల్వేష"యను ప్రశ్నమే యసంగత మగునుగదా. ఇఁక నుత్తరమునందలి ప్రకాశములోని "ఆర్యస్య మధురాలాపజనితో విస్రంభో మాం మన్త్రయతే-కతమః ఆర్యేణ రాజర్షి వంశః అలంక్రియతే. కతమో వా విరహపర్యుత్సుకజనః కృతో దేశః-కిం నిమిత్తం వా సుకుమారతరోఽపి తపోవనపరిశ్రమస్య ఆత్మా పద ముపనీతః" అను ప్రశ్నవాక్యములవలన దుష్యంతునిరాజభావము గుర్తింపఁబడలేదా యను శాస్త్రిగారి పునఃప్రశ్నమునకు నంతవఱకు విశిష్టజ్ఞానము కలుగలేదుగాన జిజ్ఞాసార్థముగా నన్నవాక్యములోని 'కతమ'శబ్దముయొక్క యర్థవిశేషమువలన నిది జిజ్ఞాసాపూర్వకప్రశ్నముగాని నిర్ణయపూర్వకప్రశ్నముగాదని సమాధానము చెప్పనగును.

మఱియు నాకారసంపన్నుఁడు చతురప్రియాలాపియగు నతిథి, గృహమేధికడ కేతెర నాతిథేయుఁడగు నెవఁడుగాని స్వాగతాదిపూజానంతరము చేయుప్రశ్నమున నెట్టిప్రతిపత్తి చూప నర్హము ? సామాన్యప్రశ్నము సమంజసమా ? కనుక వారుత్తమప్రశ్నము చేసిరనియు నాకాలములో రాజభావము గుర్తించి యట్లడుగలేదనియు నూహించిన బాగుగ నుండును. మఱియు "సన్యస్తచిహ్న మపి రాజ్యలక్ష్మీం తేజోవిశేషానుమితాం దధానః" యను రఘువంశశ్లోకములోని గోపరిపాలనాసక్తదిలీపమహారాజవర్ణనమునుబట్టి దుష్యన్తమహారాజునుగూడ ననిర్ధారణగా నొకపుణ్యలక్షణలక్షితుఁడని యాముగుర లూహించిరని మన మూహింపవచ్చును. కాని యంతమాత్రమున "ఉభే-సస్మితమ్. కా వయం

పరిత్రాతుమ్. దుష్యన్త మాక్రంద. రాజరక్షితాని తపోవనాని నామ। రాజా (అవసరోఽ యమాత్మానం ప్రకాశయితుమ్) న భేతవ్యమ్. (అర్ధోక్తే స్వగతమ్.) రాజభావ స్త్వభిజ్ఞాతో భవేత్. భవతు. ఏవం తావ దభిధాస్యే." అను నీగ్రంథమునకును, "రాజా (ఆత్మగతమ్) కథ మిదానీ మాత్మానం నివేదయామి. కథం వా ఆత్మాపహారం కరోమి. భవతు. ఏవం తావ దేనాం వక్ష్యే. (ప్రకాశమ్) భవతి యః పౌరవేణ రాజ్ఞా ధర్మాధికారే నియుక్త స్సోఽహ మవిఘ్నక్రియోపలంభాయ ధర్మారణ్య మిద మాయాతః" అను నీగ్రంథమునకును, నిర్ధారణగా దుష్యంతపరత్వము చెప్ప శక్యముగాదుకదా. పైగా "దుష్యంత మాక్రంద" యను వాక్యమునుబట్టికూడఁ బిదపవచ్చిన యతఁడు దుష్యంతుఁడని నిర్ధరింప నైతిగాదు. అట్లైయైనచో మూఁడవయంకములో "సఖ్యౌ, విలోక్య ఉత్థాయ, స్వాగత మవిలంబినో మనోరథస్య" యని పరిచితునన్నట్లు ప్రథమదర్శనమందును బలుకకపోవుటకుఁ గారణ మేమి? కనుకఁ బై వాక్యములకు దుష్యంతరూపార్థము వారు నిర్ణయించుకొనలేదనియే మన మూహింపవలెను. ప్రథమదర్శనమం దెట్లని రనఁగా ("సర్వా రాజానం దృష్ట్వా కించిదివ సంభ్రాంతాః) అనసూయా ఆర్య! నఖలుకిమపిఅత్యాహితమ్ ఇయ మావయోః ప్రియసఖీ మధుకరే ణాభిభూయమానా కాతరీ భూతా (శకుంతలాం దర్శయతి) అని. ఇందు సపరిచితునితో నన్నట్లును మునికన్యలు స్వభావోత్తానాశయ లన్నట్లును విశద మగుచున్నది గదా! కనుక నిట్లు నిర్ధారణతోను, అనిర్ధారణతోను బలికిన వాక్యములకుఁ దాత్పర్యభేదమూహింపనగును. మఱియు దుష్యంతుఁడు వైఖానసులవలనఁ గణ్వమహర్షి యాశ్రమమున లేఁడని వినియున్నవాఁడు గాన నాశ్రమములోఁ జేయఁదగిన పని యేమియు లేకపోయినను రాజధర్మమును సార్థకపఱుపఁగోరి యందుఁ బ్రవేశించెను, గాన నందలి యెవరితోడనో యొకరితో మాటలాడి పోఁదలఁపుచేఁ బ్రవేశించుచునే "అయే దక్షిణేన వృక్షవాటికా మాలాప శ్రూయతే" యని

మాటలాడువారు వచ్చువఱకు నెదురుచూచెనేకాని యందగత్తెలగు మునికన్యలను బొంచి చూడఁదలంపుచే నట దాఁగియుండలేదు. "భవతు" పాదపాంతర్హితఏవ ఏనాం విస్రబ్ధం పశ్యామి." అను ముందు వాక్యము బొంచిచూచు నుద్దేశింపఁబడినదిగాదు. పొంచిచూచుట యనునది చతుర్థాంకములోఁ జెప్పఁబడినట్లున్నయెడల నగును గాని యిది యట్టిది గాదు. చతుర్థాంకములో నట్టిపని యనేకములగు భావములు పరస్పరాయత్తములైనట్లు స్పష్టపడినదిగాన నందుఁ గాముకలక్షణము సరియగు త్రోవను బోయినది. కనుక నచటఁ బొంచిచూచె ననినను దోషములేదు. కార్యనిమగ్నులగుటచే వారును రాజును జూడలేదు. రాజు పొంచి చూడఁదలఁచినట్లు చెప్పఁబడినయెడల లాలసత్వరూపదోషము ధీరోదాత్తనాయకునియందుఁ గట్టఁబెట్టినట్లగును. అది పంచమాఙ్కములోని పరవనితయనుకొని శకుంతలను జూడని రాజగు దుష్యంతునియందు మిగుల నింద్యమగు నారోపణము అట్లయినచో దుష్యంతుఁడు తనరాజభావము తెలిసిపోవునని సంశయించుటయుఁ దా నెవరైనది చెప్పుటలో సంకోచము పొందుటయు నెందులకనఁగా రాజభావ, వంశోన్నతి, వాస్తవ్యదేశాదులు, సాధారణముగ స్త్రీమానసాకర్షణమునకు నుపకరించునవిగాన వాని మూలమున నీశకుంతలయు దుష్యంతునియందు మనసు నుంచినదనుటలోనైన యతిశయము కావ్యమందు లేదని యాతనిశరీరసౌష్ఠవ, కాంతివిశేష, సౌశీల్యాది కన్యావరణీయాంశములవలననే యామెచిత్తమున్మాదింపఁ జేయవలెనను భావము మనసునం దుంచుకొని మహాకవి రాజుచే రెండుస్థలములయందు నుభయార్థవాచకములుగల వాక్యములను బదులుగాఁ జెప్పించినాఁడు. ఆయర్థములలో దుష్యంతయథార్థము కొంచెము గూఢముగ వ్యక్తమగుచున్నది గాన నందుబొంకేమియు లేదు పాత్రౌచిత్యమునందును ధీరోదాత్తనాయకావికత్థనత్వలక్షణము సరిపడినదని యందు బొంకు శంక లేమియు లేవు.

మఱియు సరసుగ నైశ్వర్యాదులను దృణీకరించు రూపైకపక్షపాతిను లుందురను భావముతో మహాకవి "రాజభావ స్త్వభిజ్ఞాతో భవేత్" అనుచోట "రాజభావ స్తు" అని తు శబ్దమును బ్రయోగించి రాజత్వము కన్యామానసాకర్షణమున నకించిత్కరమని సూచనచేయుచున్నాఁడని యెన్నఁదగును. ఈసందర్భమునఁ గాదంబరిలో మహాశ్వేత పుండరీకుని, మృచ్ఛకటికములో వసంతసేన చారుదత్తుని, గోరుట యుదాహరణములు.

మఱియు మహారాజులు తమచరిత్రము నెంతతక్కువగ వచించినను నది యాత్మశ్లాఘగాఁ బరిణమింపకపోదని మహాకవి దుష్యంతునిచేఁ దననెట్లు తెలుపుకొందుననియు నడిగినప్పుడు చెప్పకపోయినయెడల నాత్మాపహారకత్వదోషము సంభవించుచున్నదనియు ననిపించి యాతనిధర్మజ్ఞతను బాత్రౌచితిని వెలిపుచ్చినాఁడు. ఇఁక సఖులు శకుంతలతో దుష్యంతునినే యేల పిలువు మని చెప్పిరనిన "కాశ్యపః। శ్రూయతామ్. శ్లో॥ భూత్వా చిరాయ చతురంతమహీసపత్నీ దౌష్యంతి మప్రతిరథం తనయం నివేశ్య— భర్త్రా తదర్పితకుటుంబభరేణ సార్ధం శాంతే కరిష్యసి పదం పున రాశ్రమేఽస్మిన్" అనుదాని తాత్పర్యమును బట్టి యాకాలమున సమస్తభూమండలమునకు దుష్యంతుఁడే రాజు కాన నాతఁడే తపోవనరక్షితము నగునని యాతనినే పిలువుమని చెప్పి రనవచ్చును గాని యాతఁడే వచ్చెననిమాత్రము వారికి నిర్ణయము లేదని యనుకొనవలెను.

మఱియు నీశ్లోకతాత్పర్యమువలన నుత్తమపృథ్వీపతులు ముదిమిని పుత్రసంక్రాంతరాజ్యలక్ష్మీకులై శాంతారణ్యభూముల నడుగిడుదురను సామాన్యభావము తోఁచుచున్నది. కాన "కింనిమిత్తం వా సుకుమారతరోఽపి తపోవనపరిశ్రమస్య ఆత్మా పద ముపనీతః" అను ననసూయా ప్రశ్నవాక్యము సార్థకమగుచున్నది. కనుక దుష్యంతాగమనము తాపసకన్యలచే నిర్ధరింపఁబడలేదని మనము నిశ్చయింపనగును.

మఱియు దుష్యంతుఁడు కణ్వాశ్రమద్వారమును బ్రవేశించిన తోడనే దక్షిణబాహువు వదరుటయు, దానికి శాంతతపోవనభూముల నేమి తగినఫలము లభించునని యాతఁడనుకొనినట్లును, జెప్పఁబడినది గాన నా కాలములో నాతనికి ముందు జరుగనున్న లోకోత్తరసౌందర్యరాశి కాంతారత్నలాభముసంగతి లేశమును దెలియదు గదా. ముందుగనే వైఖానసులు రాజునకుఁ గానుపించి యాశ్రమములోఁ గణ్వమహర్షి లేఁ, డయిన నతిథిసత్కారమునకుఁగాను గూఁతు శకుంతలను నియోగించెఁ గాన నాశ్రమముఁ జొచ్చి సత్కారములనంది నీప్రతాపమువలనఁ గలిగిన నిర్విఘ్నమగు తపఃక్రియాసిద్ధులను గనులారఁ గాంచి యానందించి వెళ్లుమని చెప్పియుండిరిగాన ఋషియెడఁ దననుభక్తిసంపన్నునిగఁ దెలుప నాయనే చూచి వత్తునని రాజు వైఖానసులను వీడ్కొనియెనని చెప్పఁబడి నది గాన నాతఁడాశ్రమమునందుఁ గొన్ని నిమేషములు మాత్ర ముందు నని యనుకొనెనుగాని జరుగనున్న విషయము నేమియు నెఱుఁగఁడని నిర్ణయింపవలయునుగదా. కనుకనే యాయన కొఱవడిన సంపత్తికిఁ గారణమువిషయమై "శాంత మిద మాశ్రమపదం స్ఫురతి చ బాహుః కుతః ఫల మిహా స్యాత్" అని ప్రశ్నించుకొని మైన నేమోయని యుత్తరార్థమును సమాధానముగ సరిపెట్టుకొనినాఁడు. ఇట్లుండుటచేత, నదివఱకే తెలిసి ప్రయత్నవంతుఁడై పొంచియుండు నీచనాయకునికైవడి దుష్యంతుఁడు నడచుకొనలేదుగదా. అట్లయినచో నేల దుష్యంతుఁడు తనయునికి వారికిఁ దెలియనట్లు నటించెనని, యనఁగా నాటకీయవస్తువు నొకక్రమములో నడుపవలెనుగాన రంగమంచమునందు మొదటనే రాజును బ్రవేశపఱచి పిదప నాయికను సఖులను బ్రవేశపఱచుచు వారిసమావేశము క్రమప్రాప్తమగునట్లుకవి, రాజుచే నాయికాగమనము ప్రతీక్షింపఁబడెనని స్వభావసిద్ధసమావేశముగ జతపఱచినాఁడు. కనుక దుష్యంతుఁడు తన రాజభావము వెల్లడికావచ్చునని కాని కాఁగూడదని కాని యభిప్రాయము పొందియుండలేదు. వైఖానసాదిఋషులు తమంతఁ దాము దుష్యం

తుఁడీతఁడని గుర్తుపట్టి యందులకుఁ గావలసిన ప్రశ్నము లడిగినప్పుడు సరియగు బదులు చెప్పనేకాని యనసూయ యడిగిన ట్లడిగియున్నచో ధీరోదాత్తలక్షణావిశిష్టసత్త్వములకు భంగకరముగ నే నీభూమండలాధిపతి యగు దుష్యంతుఁడనని సత్యమైనను, అతనివృత్తాంత మతనినోటనే యెట్లు వెల్లడియొనరించును మహాకవి. ?

ఈవిషయమున "యజ్ఞోఽనృతేన క్షరతి తపః క్షరతి విస్మయాత్ - ఆయుర్విప్రాపవాదేన దానం చ పరికీర్తనాత్." అనియు. "యోఽన్యథా సంత మాత్మాన మన్యథా సత్సు భాషతే. స పాపకృత్తమో లోకే తేన హ్యాత్మాపహారకః" అనియు మనుస్మృతి యసత్యమాడుటను, మఱియొక తీరునఁ జెప్పుటను, నిషేధించుచున్నది. కనుకనే యుభయార్థముల నిచ్చు కొన్ని పదములు గల "రాజా । (సత్వర ముపసృత్య) శ్లో॥ కః పౌరవే వసుమతీం శాసతి శాసితరి దుర్వినీతానామ్. అయ మాచర త్యవినయం ముగ్ధాసు తపస్వికన్యాసు" అనియు "భవతి యః పౌరవేణ రాజ్ఞా ధర్మాధికారే నియుక్త స్సోఽహ మవిఘ్నక్రియోపలంభాయ ధర్మారణ్య మిద మాయాతః" అనియు వాక్యములను మహాకవి రాజుచే వినిపించినాఁడు. మఱియు "శ్లో॥ ఆత్మనామ గురో ర్నామ నామాతికృపణస్య చ- శ్రేయస్కామో న గృహ్ణీయా జ్జ్యేష్ఠాపత్యకళత్రయోః" అని మనుస్మృతి యాత్మనామానువాచనమును నిషేధించుచున్నది, గాన దుష్యంతునిచే దుష్యంతత్వము మహాకవి వెల్లడిచేయింపలేదు. (ఇప్పటికి నీయాచారము మనదేశమున నాచరింపఁబడుచున్నది. రామయ్య యంపురని, కృష్ణయ్య యందురని పండితులు గూడఁ బ్రజల వాడుకను బిరుదాక్షర శూన్యముగవచింతురు)అట్లుండఁగా దుష్యంతుఁడు పండితుఁడుగానుసంప్రదాయము నెఱిఁగినవాఁడుగాను జిత్రింపఁదగినవాఁడుగాన నెట్లుగా నాత్మనివేదనము చేసికొనినట్లు కవి యాతని నిర్మించును ? మఱియు నిందు నిజముగ నామప్రశ్నము నారుచేసియుండలేదు. వంశ, దేశ, సమాగమన కారణములుమాత్రము ప్రశ్నింపఁబడినవి. అయినను వానియుల్లేఖనము

వలన నామోల్లేఖనమును జఱపినట్లే యగునని చెప్పుటయుఁ జెప్పకుండుటయుఁ గానట్లు పై రెండువాక్యములను దుష్యంతునిచేఁ గవి పలికించినాఁడు. ఇందు బొంకేది ?

మఱియు నీకవి యాతాపసకన్యలలో నొకయామెను దుష్యంతునిచే వలపింపఁదలఁచెనుగాన నాకన్యలు దుష్యంతునియైశ్వర్యాదులనువిని ప్రియమంద రాదనియు నాతనిరూపవయస్సౌశీల్యాదులను గని ప్రియంపడవలెననియుఁ దలఁచి యట్లాతనిని శుద్ధవేషునిగఁ జేసి వలిపంపు తెరమాటున నుండు నర్తకు నట్లుగ నుభయార్థకపదములమాటున సమఱించినాఁడు. శకుంతల రూపమోహితకావలెను గాని యైశ్వర్యమోహితకాఁగూడదని కవి మూలాతిశాయివస్తువును బొందుపఱచినాఁడు. రాజస్త్రీయగు శకుంతల కణ్వాశ్రమస్థితికారణమున రాజార్హవివాహములలో గాంధర్వమునకుఁగాక మిగిలినవానికినర్హురాలు కాదని రూపమాత్రమోహితగఁ గవిచే సంగీకరింపఁబడినది. కనుకనే మహాకవి "ప్రియంవదా తావ దేనాం లజ్జావనతముఖీం పరిష్వజ్య స్వయం తాతకాశ్యపేన ఏవ మభినందితమ్. దిష్ట్యా ధూమాకులదృష్టేరపి యజమానస్య పావకేఏవ ఆహుతిః పతితా. వత్సే సుశిష్యపరిదత్తేవ విద్యా అశోచనీయాసి సంవృత్తా. అద్యైవ ఋషిప్రతిరక్షితాం త్వాం భర్తుస్సకాశం విసర్జయామి ఇతి" యని చతుర్థాంకములో ధ్వనిమర్యాదతో రూపమోహితయైనను శకుంతల యదృష్టము నఁజేసి యాభిజాత్యాదిసర్వలక్షణలక్షితుఁడగుదుష్యంతుని సేవించెనని వివరించియున్నాఁడు

మఱియుఁ దృతీయాంకమున "ప్రియంవదా । (ప్రకాశమ్) సఖి దిష్ట్యా అనురూపస్తే అభినివేశః । సాగరం వర్జయిత్వా కుత్ర వా మహానదీ అవతరతి. క ఇదానీం సహకార మన్తరేణ అతిముక్తలతాం పల్లవితాం సహతే." అని సఖ్యనుసరణము శకుంతలను రూపమోహితగ నిర్ణయించుచున్నది. మఱియు "శకుంతలా । (ఆత్మగతమ్) కిం ను ఖలు ఇమం ప్రేక్ష్య తపోవనవిరోధినో వికారస్య గమనీయాఽస్మి సంవృత్తా"

యని ప్రథమదర్శనద్వితీయక్షణముననే శకుంతలను గేవలరూపదర్శన మోహితగ నిర్మించుటవలనఁ బృథివీపతిత్వాదిధర్మములు వరణీయతయం దవ్యభిచరితకారణములు గావని స్పష్టపడుచున్నదిగదా. కనుకనే "త్వ య్యస్యాః కథ మప్యబాంధవకృతాం స్నేహప్రవృత్తిం చ తాం" మ్మని సౌందర్యరాశి శకుంతల తనంతఁ దావలచుటయే రసికుఁడవగు నీయొక్క జన్మసాఫల్యమునకు హేతువని, వెంటనే యాదరింపఁదగినది శకుంతల యను భావము కవి వ్యక్తపఱచి యున్నాఁడు. మఱియు నైదవయంక ములో "శార్ఙ్గరవః। ఇత్థ మాత్మకృత మప్రతిహతం చాపలం దహతి. శ్లో॥ అతః పరీక్ష్య కర్తవ్యం విశేషాత్సంగతం రహః అజ్ఞాతహృదయే ష్వేవం వైరీభవతి సౌహృదమ్।" అని ప్రకృతశకుంతలావిషయముననే కాక రూపమోహితలైన స్త్రీలు గాంధర్వవిధిచేఁ బరిణీతలై సాధారణ ముగ నిట్లే వంచింపఁబడుదురని యట్లా యకార్యము చేయఁజనదని కవి తనకాలములో నందంను విరళముగాఁ బ్రచారమందున్న గాంధర్వవివా హము నిజముగ క్షత్రియకన్యలకు నుత్తమవివాహమని శాస్త్రమునందుఁ జెప్పఁబడినను బ్రకృతమున దృష్టదోషముగానఁ గూడనికార్యమును నిషే ధించు నీతి నుపదేశించుచున్నాఁడని నాభావము. అట్లుండఁగా నాతాప సకన్యలచే నాతని రాజభావము మొదటనే గుర్తింపఁబడినదను విషయ మునెట్లును నిర్ధరింపశక్యముగాదు గాన, నిందెందును బొంకవలసిన పని లేదు.

శ్లో. యది సంతి గుణాః పుంసాం వికసంత్యేవ తే స్వయమ్.

అనున ట్లుల్బణవేషకారణాభరణబాహుళ్యము లేకున్నను స్వభావమధు రమగు నాతనిరూపమే యతఁడు రాజపరిగృహీతుఁడని యనుమానింపఁ జేయుట, యందఱ కంగీకారవిషయముగానఁ గ్రమముగ వారు రాజభా వము గుర్తించి రనుటలోఁ బ్రత్యవాయ మేమియు రానేరదు. ఇఁక శకుం తలను ఋణవిముక్తను జేయుసందర్భమున నంగుళీయకమువీఁడి దుష్యం తమహారాజా యనునామాక్షరములను జూచిన సఖులు పరస్పరముఖ

ములఁ జూచుకొనుటను గని, దుష్యంతుఁడు వేఱుగఁదలఁపవలదు "అయం రాజపరిగ్రహ" యని యావాక్యార్థమును తనపరముగ నంగుళీయకపరముగ నుపయోగించుటలోఁ గొంచెము ఛలము గనఁబఱచెననిన నగవచ్చును. అయిన నప్పటికిఁ జాలసేపటినుండి నాయికానాయకులభావములను బరస్పరాయత్తములుగఁ జేసి యొక్కొక్కరియందు సాత్త్వికభావములు తలలెత్తఁగా సఖులచేఁగూడ లక్షింపఁబడినట్లు కవి యుపపాదించియున్న కారణమున దుష్యంతుఁడు తనరాజభావమును నుభయార్థపదప్రయోగములచేత ఛలింప యత్నించెననినను, సఖులచే నాభావము గుర్తింపఁబడినదనినను, అందు దోషము లేదు. మహాకవి దుష్యంతుని శకుంతలచేఁ గేవలరూపము నాశ్రయించియే వలపించి పిదప నతని నైశ్వర్యసామర్థ్యాదిబాహ్యసంపత్తులు సహకారములుగ నాశ్రయించినఁ బ్రాధాన్యము దానికి రాదని నిశ్చయించుకొనినట్లు మొదటఁ గొంచెము గూఢముగను బిదపఁ గొంచెము వ్యక్తముగను రాజభావము నమర్చుటలో స్పష్టమగుచున్నది. కనుక నా ఛలము నొకపాటిగఁ జేయఁదగదు. ఆశ్రమవాసులందఱచే దుష్యంతునిరాక యెఱుఁగఁబడిన దనువిషయము ప్రస్తుతకార్యమునం దకించిత్కరముగాన దానివిమర్శనము వదలివేయఁబడినది.

మఱియు శకుంతలనుగూడఁ గేవలరూపలావణ్యసౌష్ఠవదర్శనముననే దుష్యంతునిచే వలపింపఁదలఁచి మహాకవి దేవలోకమునఁగూడ దుర్లభములగు నాభరణాంబరాదులను దలఁచినంతనే సన్నిధికిఁ గొనితేఁగల తపఃప్రభావసంపన్నుఁడగు కణ్వమహర్షి, తనయనుఁగునందనకు వార్ధకశోభివల్కలపరిధానమునే కట్టనిచ్చినాఁడని చెప్పియున్నందున నాయికానాయకుల స్వతస్సిద్ధవయోరూపసౌశీల్యాదులే యనురాగహేతువులనియుఁ, గనుకనే శీఘ్రసంగమహేతుగాంధర్వవివాహవిధి యావధూవరులచే నామోదింపఁబడినదనియుఁ, దెలియుచున్నది. మఱియు నావివాహవిధిని బెండ్లియాడఁబడిన శకుంతల యంతటియుత్తమాంగనను బెండ్లియాడిన దుష్యంతునంతటి పరమధార్మికుఁడు తిప్పలుపెట్టెనను విషయము

స్పష్టముగాఁ గలదుగానఁ గవి తనకాలములోఁ బ్రచారమందున్న రహస్యవివాహములు తమ శ్రేయస్సును గోరు నుత్తమజాతికన్యలచే సర్వథా నిరాకరింపఁబడవలెనను నీతి యుపదేశింప నెంచినట్లు గోచరించుచున్నది. కనుకనే. "శకుంతలా। (అపవార్య) ఇద మవస్థాంతరం గతే తాదృశేఽనురాగే కిం వా స్మారితేన. ఆత్మా ఇదానీం మే శోచనీయ ఇతి వ్యవసితమేతత్." అని తనచేత రాగాంధదృష్టిచే రూపైకపక్షపాతిత్వ మవలంబించి మోసమందఁబడినదని యామెచేతనే చెప్పఁబడుచున్నది. ఇట్టి నీతి నుపదేశింప నెంచిన మహాకవి మాత్రాదిగురుజనాంగీకృతికిఁ గారణమైన వైశ్వర్యము మున్నగునవి తనకుఁ గలవని దుష్యంతునిచేఁ జెప్పించి మఱియొక వివాహవిధి ననుసరించి శకుంతలాపాణిగ్రహణము చేయఁబడినట్లు చెప్పియున్న యెడల నాశకుంతలకు నిట్టి యాపదలే లేకపోయెడివని నాటకనిర్మాణప్రధానప్రయోజనములలో నొకటియగు పైనీత్యుపదేశమును జేయలేకయేపోవును. గాంధర్వవివాహవిధిచొప్పున శకుంతలావివాహము చేయఁబడినదని కవిసార్వభౌముఁడు చెప్పఁదలఁచిననే దుష్యంతరూపాదులు శకుంతలానురాగప్రవర్తకములని నిర్బంధముగఁ జెప్పశక్యములు. కనుకఁ బరస్పరరూపసౌష్ఠవాదులును రాగకారణములైనట్లు మిగిలిన యైశ్వర్యాదులు పిదపఁ జెప్పఁదగినవి గాన వానితో మొదటఁ బనిలేదు. అట్లయినప్పుడు దుష్యంతునిచే బొంకించుటలో వచ్చిన నాటకప్రయోజనమేమియు లేదు. నాటకనాయకునియం దసత్యవాదిత్వము నెఱపినచో ధీరోదాత్తలక్షణము భంగించినట్లు గాఁగలదుగాన "కాళిదాసాదీనామివ యశః" అను వృద్ధవిమర్శకసమాజమధ్యమందలి కాళిదాసునికీర్తికిఁ గళంక మాపాదించినట్లగును.

గ్రంథస్వీకారము.

1. కల్పవల్లికా-శ్రీమద్రామాయణవ్యాఖ్యా-బ్రహ్మశ్రీ బొమ్మకంటి నృసింహశాస్త్రిగారిచే రచింపఁబడినది ప్రథమసంపుటము బాలకాండము. వెల 1—4—0.

ఆసేతు హిమాచలము భక్తిశ్రద్ధలతోఁ బఠింపఁబడు శ్రీమద్రామాయణమున కిది యొకనూతనవ్యాఖ్యానము, ఈమహాగ్రంథమున కిదివఱలో ద్వైతవిశిష్టాద్వైతపరముగ నెన్నియో వ్యాఖ్యానములు గలవు. వ్యాఖ్యానచతుష్టయముతో నీగ్రంథమును వావిళ్ల వారు ప్రకటించియున్నారు. గ్రంథకర్తలాంధ్రదేశమున సుప్రసిద్ధపండితబృందమని ప్రశస్తిఁగాంచిన 'బొమ్మకంటివట్టమున' తురీయులు, వ్యాకరణ, న్యాయ, వేదాంత మీమాంసాదిశాస్త్రములయందుఁ బాండిత్యము కలవారు. సంస్కృతభాషయం దీ నూతనవ్యాఖ్యానమును రచించి శ్రీరాముని శక్తిస్వరూపునిగ వీ రిందుఁ బ్రతిపాదించియున్నారు. వ్యాఖ్యానవిషయములఁ బామరులకుఁ దెలుపుటకై వీరిపుత్త్రులు దీని నాంధ్రీకరించి మూలముతోఁ బ్రకటించిరి. చతుర్వింశత్యక్షరాత్మకమగు గాయత్రీమంత్రము రామాయణమున ననుసంధింపఁ బడుటచే దేవీపరముగ రచించుటయే వాల్మీకి యభిప్రాయమై యుండునని నిశ్చయించి గ్రంథకర్త లీవ్యాఖ్యానమును రచించిరి. శ్రీమద్రామాయణమున కెందరెన్నివిధముల వ్యాఖ్యానముల రచించినను నది గ్రంథోత్కర్షహేతువే యగును, కేవలము శక్తిపరముగ రామాయణము నన్వయించుటయేగాక వీరుప్రాచీనవ్యాఖ్యానములఁగూడ విమర్శించి కొన్నితావుల నూతనవిషయములఁ దెలిపియున్నారు, ఈకల్పవల్లికా వ్యాఖ్యానమును జదివి విజ్ఞులానందింతురుగాక.

---

2. మౌలానా ఆజాద్-రామఘర్ కాంగ్రెసు-శ్రీమాన్ కొమాండూరి శఠకోపాచార్యులుగారిచే రచింపఁబడినది. వెల 0-6-0 మాత్రమే

గ్రంథకర్త లిదివఱలో వెల్సు (H. G. Wells) గారి ప్రపంచ చరిత్రమును జగత్కథయనుపేర ననువదించుటయేగాక నెహ్రూ, గాంధీ సుభాష్‌చంద్రబోసు చరిత్రములను వ్రాసియున్నారు. వీరు రాజకీయవిషయములు, ముఖ్యముగ కాంగ్రెసు సిద్ధాంతములును సుబోధముగఁ బ్రజాసామాన్యముగ కందఁజేయు తలంపుతో నిట్టిగ్రంథములఁ బ్రకటించుచున్నారు. వీరికిఁగల దేశభక్తియే యిందులకుఁ దగినప్రోత్సాహము నిచ్చుచున్నది. ఢిల్లీ, రామఘర్ కాంగ్రెసుల కధ్యక్షులైన మౌలానా ఆజాద్‌గారి జీవితచరిత్రము చాలమందికిఁ దెలియదని చెప్పవలసియున్నది. వారు జాతీయభావమునకు, హిందూముస్లిము సఖ్యతకు నెట్లు నిరంతరము పాటుపడుచున్నారో యావిషయము సులభమగు రీతి నీగ్రంథమున వ్రాయఁబడియున్నది. వీరు రామఘర్ కాంగ్రెసులో నిచ్చిన యధ్యక్షోపన్యాసము గ్రంథాంతమునఁగలదు. ఆంగ్లభాషాజ్ఞానములేని సామాన్యప్రజలకు కాంగ్రెసు ఆశయములఁ దెలియపఱచి, వారియందు జాతీయతను, దేశభక్తిని వృద్ధిపొందించుట కిట్టిగ్రంథములు మిక్కిలి యుపయోగకరముగ నుండును.

3. శబ్దమణిదర్పణము-మదరాసువిశ్వవిద్యాలయమునందలి కన్నడశాఖవారిచేఁ బ్రకటింపఁబడిన యైదవగ్రంథము వెల రు 2-8-0.

ఇది కేశిరాజకృతమగు ప్రాచీనకన్నడ వ్యాకరణము. దీనికి కేశిరాజురచించిన వృత్తితోడను, నంజయ్యరచించిన టీకతోడను బూర్వము ద్రణములు గలవు, ఈగ్రంథమున లింగనారాధ్యునిచే రచింపఁబడిన వృత్తి మూలముతోఁ బ్రకటింపఁబడినది. లింగనారాధ్యుఁడు వీరశైవుఁడు. పదునాఱవశతాబ్దమువాఁడు. ఈతనివ్యాఖ్యానమునకు సూత్రాన్వయరత్నమాలె యనిపేరు కొన్నితావుల మూలసూత్రముల సక్రమపాఠములు, కన్నడగ్రంథములనుండి యుదాహరణములు దీనియందుఁ గన్పడుచున్నవి. లింగనారాధ్యునికిఁ బూర్వమున వేఱొకవ్యాఖ్యానముండెడిదని యతని వృత్తియందుఁ దెలుపఁబడినది గ్రంథాంతమున పద్యముల యకా

రాద్యనుక్రమణికయు, శాస్త్రీయశబ్దములు, ఉదాహృతములగు పద్య భాగములు వీనియనుక్రమణికలును గలవు. మఱియు శబ్దస్మృతి, భాషా భూషణములనుండి కేశరాజసూత్రములకు సంబంధించిన సూత్రభాగ ములుదాహరింపఁబడినవి. ఉదాహృతములగు పదముల విపులమగుపట్టి కయుఁ గలదు.

కేశిరాజు తనగ్రంథమును బూర్వలాక్షణిక గ్రంథములగు కవి రాజమార్గము, శబ్దస్మృతి, భాషాభూషణముల ననుసరించియే రచించెను. కాని డాక్టరు బర్నెలుదొరగారు వ్రాసిన రీతిని స్వతంత్రమగు పోకడలను గనఁబఱచియున్నాఁడు. అంతియేగాక కన్నడభాషయందుఁ బ్రచారమునఁ గలవేయి ధాతువులను, 'ఱ' కారయుతములగు 180 పదముల పట్టికయుఁ బ్రాచీనగ్రంథములఁగల కఠినపదములను, వానియర్థములనిచ్చు పట్టి కయుఁ జేర్చియున్నాఁడు, కేవలము పాణినీయమునే గాక నైంద్రవ్యా కరణమునుగూడ నుపయోగించి, తనభాష కీవ్యాకరణము నతఁడు రచిం చెను. ప్రాకృతవ్యాకరణ సూత్రములననుసరించి తద్భవములకు సూత్ర ములు రచించెను. ఈగ్రంథమునఁ బ్రకటనకర్తలచే నూఱుపుటలకు మిం చిన విపులమగు పీఠికగలదు. ఇందుఁ గన్నడవ్యాకరణములను గూర్చియు, గ్రంథమును గూర్చియుఁ బెక్కువిషయములు చర్చింపఁబడినవి. ఈగ్రం థము ప్రాచీనాంధ్ర తమిళభాషాస్వరూప నిర్ణయమున మిక్కిలియుపక రించుననుటకు సందియము లేదు. మదరాసు విశ్వవిద్యాలయము వారీ గ్రంథమును బ్రకటించుటయేగాక స్వల్పమూల్యము నేర్పఱచినందులకు వారికి మాకృతజ్ఞతను దెలుపవలసియున్నది.

4. రాధామాధవ సంవాదము:—వెలిదిండ్ల వేంకటపతివిరచితము. విజయనగరమున నాంధ్రవిజ్ఞాన సమితివారిచేఁ బ్రకటింపఁ బడినది వెల రు 1—0—0.

ప్రాచీనాంధ్రప్రబంధములఁ బ్రకటించి యాంధ్రకవుల ప్రతి భను లోకమున వెల్లడింపఁ జేయుటయే యాంధ్రవిజ్ఞానసమితి ముఖ్యో

ద్దేశమని విజ్ఞప్తియందు నుడువఁబడినది. ఈసమితికిఁ గార్యదర్శులు శ్రీ గంటి సూర్యనారాయణశాస్త్రిగారి దివఱలో శృంగార గ్రంథమాల నేర్పఱచి యందుఁ గొన్నిగ్రంథములఁ బ్రకటించియున్నారు. వీరు మరల నాంధ్రభాషాభిమానముతో నీగ్రంథమాలను మొదలిడుట మిక్కిలి ప్రశంసనీయము. పీఠికయందు శ్రీ నిడుదవోలు వేంకటరావుగారు కవిని గూర్చియు, కృతిపతి యగు మగదల రామదాసామాత్యునిఁ గూర్చియుఁ బెక్కు విషయములఁ జర్చించి, కాలనిర్ణయ మొనర్చియున్నారు ఈప్రబంధము శృంగారరసప్రధానము. మృదుమధురమగు శైలిని రచింపఁబడి ద్రాక్షాపాకమున నలరారుచున్నది. పెక్కు వ్రాఁతప్రతులతో సంప్ర తించి మరలఁ బ్రకటింపఁ బడినది. భాషాభిమాను లీయాంధ్రవిజ్ఞాన సమితినిఁ బ్రోత్సహింతురుగాక. పాఠకలోకమున కందుబాటుగానుండునటుల వెలతక్కువగ నేర్పఱుపవలయుననియుఁ, గేవలము శృంగారైక ప్రధానములగు ప్రబంధములకే గాక పునర్ముద్రణమునందని ప్రాచీన ప్రబంధములను గూడఁ బ్రకటింపయత్నింపవలయుననియు నీగ్రంథమాలాసంపాదకులను గోరుచున్నాము.

5. శ్రీగీతాసూత్రసవతి:— తెనాలి సంస్కృతకళాశాలోపాధ్యాయులగు జమ్ములమడక మాధవరామశర్మగారిచే రచింపఁబడినది. వెలనాలుగు అణాలు.

గీతావ్యాఖ్యానములు పెక్కులుగలవు. గీతలయందలి ముఖ్యవిషయముల సుబోధకముగ జిజ్ఞాసువులకుఁ దెల్పుటకై గ్రంథకర్తలు సులభవ్యాఖ్యానముతోఁ దొంబది సూత్రములఁ బ్రకటించియున్నారు. ఇందలి సూత్రములు భగవద్గీతలోని శ్లోకభాగములై యున్నవి. వివరణము సులభముగనున్నది. ధర్మాభిలాషయే గ్రంథరచనకుఁ గారణమని గ్రంథకర్తలు వ్రాసియున్నారు. వారివిద్యార్థులకొఱకీగ్రంథ ముద్దేశింపఁ బడియున్నను గీతార్థమెఱుంగఁగోరువారికి సహాయకారిగనుండుననుటలో సందియము లేదు. గీతాపఠనమునకిట్టి గ్రంథములు ప్రథమసోపానములవంటివి. గ్రంథకర్తల యాశయము సుశ్లాఘ్యము.

6. జీమూతవాహనుఁడు:— ఉభయభాషాప్రవీణ దవ్వూరి సూర్యనారాయణశాస్త్రిగారిచే రచింపఁబడినది. వెల 0—5—0.

అహింసావ్రతము మొదలగు సత్యుత్తమవిషయముల బోధించు నీచరిత్రము కథాసరిత్సాగరము నాఁటినుండియుఁ బ్రఖ్యాతమైయుండి యున్నది. దీనినే హర్షవర్ధనుఁడు నాగానందమను చక్కని నాటకముగ రచించియున్నాఁడు. ఆ సుప్రసిద్ధేతిహాసమునే గైకొని గ్రంథకర్తలు పితృభక్తి, పెండిలి, ఆత్మసమర్పణ మను మూఁడుభాగములుగల గీతపద్యప్రబంధము సులభమగుశైలిని రచించియున్నారు. ఇయ్యది విద్యార్థులకు మిక్కిలి యుపయోగకరముగనుండునని యందలి పండితాభిప్రాయములు చాటుచున్నవి. మచ్చునకొకటి రెండుపద్యములు—

భవ్యభవదీయ పాదసంవాహనంబు
సలుపునప్పుడు నేనొందుసంతసమ్ము
సర్వసర్వంసహా రాజ్యసౌఖ్యములను
ననుభవించుటలోఁ గాననైతిఁ దండ్రి.
ఆమెకనులు వర్షాభ్రమ్ములగుచు నశ్రు
వృష్టి కురియఁగ వాహనుహృదయసీమ
విమలకరుణారసార్ద్రమై వెల్లివిరిసె
సరసులమనంబు రసవినిమ్యంది కాదె.

7. హరవిలాసము:—శ్రీనాథమహాకవిప్రణీతము. ఆర్. వేంకటేశ్వర్ అండుకో మదరాసువారిచే ముద్రింపఁబడినది. వెల రు 1—4—0.

ఈగ్రంథము మొదట కాకినాడ సరస్వతీపత్రికాధిపులచేఁ బ్రకటింపఁబడినది. తంజావూరు, మదరాసు ప్రాచ్యలిఖిత భాండాగారములఁగల ప్రతులసహాయమున బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారీగ్రంథమునఁగల ముద్రణాది స్ఖాలిత్యములఁ దొలఁగించి తిరుగఁ బ్రకటించుట యాంధ్రలోకమున కత్యంతముదావహము. ఆంధ్రదేశమునఁగల వ్రాఁత ప్రతులసహాయమునముఖ్యప్రబంధముల నీరీతిగి సంస్కరించి ప్రకటించుట

భాషాభిమానులకు ముఖ్యకర్తవ్యము. ఆయాపుటలయందు పాఠభేదములు చూపఁబడినవి. పెక్కువిషయములను, ముఖ్యముగ శ్రీనాథునిపదజాలమును, ఆంధ్రీకరణమును గూర్చియు శ్రీ ప్రభాకరశాస్త్రిగారొక విపులమగు పీఠికను రచించిరి. అశ్లీలమని తొలగింపఁబడిన పంచమాశ్వాసాంత్యభాగ మనుబంధముగ నీయఁబడినది. ఒసగు, అధ్వానపుంబట్టు, కోహళిస్నానము మొదలగుపదములనుగూర్చి పీఠికయందుఁ గొన్నివిశేషములు దెలుపఁబడినవి. శ్రీనాథుని యపూర్వ పదప్రయోగములను గూర్చి శ్రీ శాస్త్రులవారింకను జర్చించిన బాగుండును.

8. **Annals of the Sri Venkateswara Oriental Institute, Tirupati. Vol I. Part I.**

శ్రీతిరుపతివేంకటేశ్వర దేవస్థానమువారిటీవల నొకప్రాచ్యవిద్యాకళాశాల నేర్పఱచియున్నారు. ఆవిద్యాలయమువారిచేఁ బ్రకటింపఁబడిన పత్త్రిక ప్రథమసంపుటమున మొదటిసంచిక మాకార్యస్థానమును జేరినది దీనియందనుబంధముగ నీవిద్యాలయమునుగూర్చి శ్రీ కె. వి. రంగస్వామి అయ్యంగారు, బెల్వల్కర్ గారును వ్రాసిన నివేదికలుగలవు. ప్రాచ్యవిద్యాపరిశోధకసంఘములట్టి పత్రికలను నడుపుట ముఖ్యకర్తవ్యము. మనకు పూనా, మదరాసునందుఁ బరిశోధకసంఘములు ప్రకటించుచున్న పత్త్రికలు విదితములే. అముద్రితములగు ప్రాచీనగ్రంథములిట్టి సంఘములచేఁ బ్రకటింపఁబడుచున్నవి. ఈసంచికయందుఁ బెక్కు వ్యాసములేకాక, అత్రిసంహితయందుఁ బ్రథమాధ్యాయమును, రెండవయధ్యాయమునఁ గొంతభాగమును బ్రకటింపఁబడినవి. ఆంధ్రభాషకుపకరించు 'గ్రంథగ్రంథులు' అను వ్యాసము శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారిచే రచింపఁబడినది. దీనియందుఁ గతిపయపదములనుగూర్చి సవిమర్శముగఁ జర్చింపఁబడినది. ఈ పత్త్రిక చిరస్థాయియై యమూల్యములగు గ్రంథములను బెక్కింటిని బ్రచురించి విద్వల్లోకమున కుపకరించును గాక.

కావ్యాలంకారచూడామణి.

కొన్ని పాఠభేదములు.

వ్యాకరణవిద్యాప్రవీణ-చిలుకూరి పాపయ్యశాస్త్రి.

(అనువృత్తము)

(3)

క. ప్రళయము నా సుఖదుఃఖా
దుల నింద్రియమూర్ఛనంబుఁ తొలఁగుటదానిన్
దెలియునది భూమిపతన
స్ఖలితాకారములచేతఁ గనుఁగొని చతురుల్. ప్ర-ఉ ౪౧-ప.

ఈపద్యమునందలి 'తొలఁగుట' యనుచోట 'క' 'గ' ప్రతులు రెండిటను 'తొడరుట' యనియే కలదు. సుఖదుఃఖాదులచే నింద్రియములు మూర్ఛనంబు విడుచుట ప్రళయమని ముద్రితపాఠమున కర్థము చెప్పవలయునుగదా! "ప్రళయ స్సుఖదుఃఖాద్యైర్గాఢ మింద్రియమూర్ఛనం" అనులక్షణముచే, సుఖదుఃఖాదులచే గాఢముగ నింద్రియములు మూర్ఛనందుట ప్రళయమని యాలంకారికసిద్ధాంతము. కావున 'తొడరుట' యనుపాఠమే యుండవలయును.

(4)

క. ఘనవిజ్ఞానం బాత్మకు
మనసుననే కలుగు నట్టి మనసున కబ్బున్
కనదింద్రియములచేతన్
వినఁగా వీనులకు నొదవు విషయప్రాప్తిన్. ఉ. ౧-ప ౧౯.

ఇట 'క' 'గ' ప్రతులలో "వినుతేంద్రియములకు నొదవువిషయప్రాప్తిన్" అనుపాఠముగలదు. విజ్ఞానము, ఆత్మకు మనసుచేతను, మనమున కింద్రియములచేతను వీనులకు, విషయప్రాప్తిచేతను గలుగు

నని ముద్రితపాఠమున కర్థము. విషయసంబంధమున శ్రవణేంద్రియము
నకే గాక యితరములగు నింద్రియములకుఁగూడ విజ్ఞానము కలుగును
గాన 'విను తేంద్రియములకు' అనియే యుండనగును. ఆత్మకు మనసు
తను, మనమున కింద్రియముల చేతను, ఇంద్రియములకు విషయప్రా
చేతను విజ్ఞానము కలుగునను నర్థమే సమంజసము; దానంజేసి యిత
వ్రాఁతప్రతులందలి పాఠమే యుక్తము.

(5)

చ. సురుచిరరత్న కీలి[1]తము సూతము బన్నసరంబు చూపు క
వ్వురపుఁ గరండముం దెఱచిపుచ్చు వెలుం[2]గున నంచు విశ్వభూ
వరుఁడొక యింతిఁ బల్కుటయు వచ్చిన నెచ్చెలు లంతటంతటన్
సురు[3]చిర సాలభంజికల చొక్కపు జోటు[4]లవోలెఁ జూడఁగన్.

ఉ గి. ప ౭

ఈపద్యము తాటియాకుప్రతులలో నీ తీరున నున్నది.

సురుచిర రత్నకీలనముసూతము బన్నసరంబుచూపు క
ప్పురపుఁగరండముందెఱచి పుచ్చు పలుంగుల నంచు విశ్వభూ
వరుఁడొక యింతిఁబల్కుటయు వచ్చిననెచ్చెలు లంతటంతటన్
సురిగిరి సాలభంజికల చొక్కపుఁ బోటుల వోలెఁ జూడఁగన్.

ఇందు మొదటిదగు 'కీలితము' అనుచోట 'కీలనము' అనికలదు
రెండుపాఠములలో నేదియయినను నర్థము సమానమే; కాని వివిధప్రాం
ములనుండి సేకరించిన ప్రతుల మూఁడిటఁ బాఠ మొకేతీరుగ నుండుట
జేసి 'కీలనము' అనునదియే కవిసమ్మతపాఠమగు నేమో యనిపించుచున్నది
ఇఁక 'వెలుంగున' యనుచోట 'పలుంగుల' యనియే మూఁ
ప్రతులందును గలదు పైపాదమున 'హారముఁజూపుము; రత్నములక
డపుఁబనిచూతే' మనినట్లే, 'కప్పురపుఁ గరండముం దెఱచిపుచ్చుము
స్ఫటికములఁజూతే' మనునన్వయ దేశముతోఁగూడిన యర్థమిటఁ గవ్య
ప్రేతము గానోపును.

'సురుచిర' యనుచోట 'సురిగిరి'యనుపాఠముగలదు. ఇట నీక్రియాపదము లేకున్నచో నర్థమే లేదు. ఏలయన-"ప్రియుఁడొక యింతిని జూచి యన్యాపదేశముగాఁ దనకార్యప్రాప్తిని గోరునపుడు చెలికత్తియ లచ్చటచ్చట సుందరమగు నాడుబొమ్మలవోలె" అనుచోఁ గ్రియాకాంక్ష వెంటనే కలిగి తీరును. దానిని బూరించుటకు వేఱొక క్రియాపదమును వెదకి తీసికొని రావలసివచ్చును. మఱియు సుందరమగు ననునర్థమును దెలుపు 'చొక్కపు' అనుపద ముండఁగ నీ'సురుచిర'యను పదము వ్యర్థమేయగును, కావున నిట నిదియే సరియగు పాఠమని చెప్పవగును ఇంతకు మూఁడుప్రతుల నొకేరీతిగఁ బాఠముండుటయునీవిషయమును స్థిరపఱుచుచున్నది.

'చొక్కపుజోటలవోలె' అనుచోట 'చొక్కపుఁబోటులవోలె' యనుపాఠమున్నది. రెండిట నేది యయినను నర్థము సరిపడవచ్చును.

(6)

సీ. వేదశాస్త్రరహస్యవిధు లెల్లఁ బఠించి
సవిఁ జతుర్వర్గప్రశస్తి నంది
... ...
గీ. అచట నచ్చటనున్న కావ్యాగమములఁ
జెలఁగి సత్కవిసౌకర్య సిద్ధికొఱకు
నొక్కచోటనె యొడఁగూర్ప నుత్సహించి
సత్కళావర్తి విశ్వేశచక్రవర్తి ఉ ౧. ప ౯.

ఇట 'గ' ప్రతిలో 'సవి' యనుచోట 'సరి' యనుపాఠముగలదు. సవియను పదమునకు-అని, మిసి, యనునర్థములు నిఘంటువులలోఁ గలవు. అట్టియర్థమిచటఁ బొసగనేరదు. కావున 'సమముగఁ జతుర్వర్గము లయందుఁ బ్రాశస్త్యమును బడసి' అనునర్థమునుగూర్చు 'సరి'యను పాఠమే యుండనోపును.

మఱియు నిట గీతపద్యమునందలి చతుర్థపాద మీ ప్రతిలోఁ బ్రథమపాదముగఁ గానవచ్చెడిని.

(7)

క. ప్రణయమున రాజనారా
యణుఁడతిశౌర్యముగఁ జేయునాదరణశుభ
క్షణ తృప్తి సకల నృపతులు
ప్రణతిప్రణుతులకుఁ జేరరు పరమోత్సుకులై. ఉ ౧. ప ౧౦౨.

ఇట 'క' 'గ' ప్రతులలో 'అతిశౌర్యముగ' అనుచోట 'అతిశయిత ముగ' అనికలదు. ఆదరణము చేయునపుడు శౌర్యమున కావశ్యకతయుం డఁబోదు. కావున నీపాఠమే సమంజసము.

(8)

క. శంకింపక సురవనితా
శంకరులగు విశ్వవిభుని సమదభటులకున్
బింకముగ మేను లుబ్బినఁ
గంకణములు విరిసె శౌర్యగరిమోత్పత్తిన్. ఉ ౧. ప ౧౨౫.

'క' 'గ' 'చ' ప్రతులు మూఁడింటిలో 'కంకణములు' అనుచోట 'కంకటములు పగులు' అనుపాఠముకలదు. సమదభటులకు శౌర్యాతిశయముచే మేనులుబ్బినఁగంకణములు(కరభూషణములు)విరిసెననుటకంటెఁ గంకటములు (కవచములు) పగిలెననుటలో నుత్సాహ మధికముగఁ గాన వచ్చెడిని.

(9)

క. వినువారికిఁ గనువారికిఁ
దనరు విభావాను భావ దర్శనచయముల్
ఘనరసపోషకములు నాఁ
జనుఁ గవితా నాట్యములఁ బ్రసన్నాకృతులై. ఉ. ౨ ప. ౬.

ఇట మూఁడుప్రతులలోఁ బై రేఖాంకితస్థలమునఁ 'విభావాది భావదర్శనచయముల్' అనికలదు. 'విభావాది' అనుటచే విభావాను భావసాత్త్వికవ్యభిచారిభావములు గ్రహింపనగును. ఘనరసపోషకములు విభావానుభావములుమాత్రమే గాక సాత్త్వికవ్యభిచారిభావములు గూడ నగునుగాన వ్రాతప్రతులందలిపాఠమే యుక్తముగా నుండెడిని.

(10)

క. తిరమగు నొకయర్థము తో
సరియగు నర్థాంతరంబు సమకొల్పి తగన్
బరమైన నపరమైనను
ధరణి నిరూపింపఁగా నిదర్శనమయ్యెన్.   ఉ ౫. ప ౯౧.

ఈలక్షణమునకు మూలమగు కావ్యాదర్శమునందు నిదర్శనాలంకారలక్షణ మీక్రిందవిధమున నున్నది.

అర్థాంతరప్రవృత్తేన కించిత్తత్సదృశం ఫలం
సదసద్వా నిదర్శ్యేత యది తత్స్యాత్ నిదర్శనం.

'సదసద్వా' అనదానికి వివృతిగ 'పరమైన నపరమైన' యనుట సరిగాదు. దీనింబట్టి 'పరమైన నపరమైనను' అను వ్రాఁతప్రతులపాఠమే సమంజసముకావచ్చును.

(11)

ఉ. పంకజమున్ దొలంగి తదుపాస్తచరత్మధుపప్రసక్తికిన్
గొంకి ఝషాదిరూపములకున్ జననాథుని వింతయక్కుపైఁ
గింకిరిగాఁగ లచ్చి తిలకించి యజస్రమునుండుఁగాత ని
శ్శంకఁ జభుక్య విశ్వవసుజభ్రభుపుణ్యకటాక్షదృష్టులన్.   ఉ౧.ప-౨.

ఇట 'గ' ప్రతిలో 'కింకరుఁగాక' యని కలదు. పంకజమునువీడి, ఆ పంకజసమీపమునఁ జరించు మధుపప్రసారమునకుఁ దలఁకి, మత్స్యకూర్మాద్యవతారములకు లోనగు నాథుని వక్షస్థలముపై రోఁతయగునట్లుగా లక్ష్మి పరికించి విశ్వవిభుని పుణ్యకటాక్షదృష్టులం దజస్రమునుండుఁగాత ననునది ముద్రితపాఠమున కర్థము. ఇఁక వ్రాఁతప్రతియందలి పాఠమున కంతకంటె నర్థసారళ్య ముండునేమో? ఏలయన, కింకరుఁగాక యనఁగా, కోపమునకుఁ గాక, కోపమునకు వశముగాక యని భావము. ఇట్టి ప్రయోగము పెద్దనది పేఱొకచోటఁగూడఁ గలదు. చూడుఁడు:—

క. గజభుజగాదుల దెసఁగల

గుజిబిజికింగాక పీఁచుకొన్నదివో లెన్ ... ఉ. ౫. ప. ౪౬.

గుజిబిజికింగాక = గుజిబిజికి వశముకాక యని యర్థము.

మఱియు, తో అంగి, కొంకి, యనుక్త్వార్థకప్రయోగములతో పాటు కింకకుఁగాక యనుచోట 'కాక' యనుక్త్వార్థకమునే కవి ప్రయోగించి నాఁడనుట లెస్స.

(12)

క. నవరస విస్ఫుటకరణ

శ్రవణములగు సుచితరుచివిభావములెల్లన్

వివిధస్త్రీపురుషులయం

దవిరళముగఁ బొడముఁ దెలియఁగను గవీంద్రుల్ ఉ ౧. ప. ౨౧

ఇట "ఉచితరుచివిభావము లెల్లన్" అనుచోట 'ఉచిత రచితభావములెల్లన్' అని 'క' 'గ' ప్రతులలోఁ బాఠముకలదు. నవరసస్ఫూర్తిని గలుగఁజేయుటయందుఁ బ్రవణములగు, తగినరుచి గలిగిన విభావములన్నియు వివిధ స్త్రీపురుషులయందుఁ దఱుచుగఁ బొడమునని ముద్రితపాఠమున కర్థము. ఆలంబనోద్దీపనభేదముచే విభావము రెండువిధములు. ఇతరాలంకారికసిద్ధాంతముచొప్పున నాలంబనవిభావము నాయికానాయకులే యగుదురుగాన, వారలు స్త్రీపురుషులయం దవిరళముగఁ బొడముట సంభవింపకుగదా. మఱియు స్త్రీపురుషులయందు విభావములే పొడమి యితరభావములు పొడమకుండు టెట్లు? ఇక వ్రాఁతప్రతులలోని పాఠమును గ్రహించినచో, తగునట్లుగ రచియింపఁబడిన భావములు—అనఁగా విభావానుభావ సాత్త్వికవ్యభిచారిభావములు—స్త్రీపురుషులయం దవిరళముగఁ బొడమునను నర్థము సిద్ధించును. అప్పుడు పైవిరోధము లుండఁజాలవు కావున నిట 'ఉచితరచితభావములెల్లన్' అనుపాఠమే సమంజసము.

ఇఁక 'తెలియఁగను గవీంద్రుల్' అనుచోట 'తెలియనగు సుకవీంద్రుల్' అని కలదు. ఇట నేపాఠమును గ్రహించినను సమానమే.

(13)

క. ఈకోల ధ్వజు నని పెను
బోకులచే నఱ్ఱుఁ గడుపుఁ బొలిసిన యరినా
రీకులము నెరయ శోకం
బాకారము దాల్చినట్ల యంగంబులతోఁ   ఆ౧. ప. ౧౨౨

ఈపద్యము (క) (చ) ప్రతులలో నిట్లున్నది.

ఈకోలధ్వజు నసి పెనుఁ
బోకులచే నఱ్ఱుఁ గడుపుఁ బొలిసిన యరినా
రీకులము లెరియు శోకం
బాకారము దాల్చినట్టి యంగంబులతోన్.

తమ నడవకులచేఁగంఠము కడుపు చెడిన శత్రునారుల సమూహము శోకమాకారముఁ దాల్చినట్లుగ నవయవములతో నిండునట్లుగా నీకోలధ్వజుని బంపె ననునది ముద్రితపాఠమున కర్థము. 'అని పెను' అనుదానిని క్రియగా గ్రహింపక, అనిన్=యుద్ధమునందు, పెనుబోకులచే=పెద్దపోకడలచే నను నర్థమును స్వీకరించినచో నప్పుడు క్రియాపదము లోపించును. ఆ పక్షమున పెనుఁబోకులచే నని యర్థబిందుఘటితముగ నుండవలెను. అదియునుంగాక కోలధ్వజుఁడగు విశ్వేశ్వరు ననుపుటచే శోకాతిశయము స్ఫురింపనేరదు. ఎట్లయినను నర్థసారళ్యము గనఁబడదు.

ఇఁక వ్రాఁతప్రతులందలి పాఠమునకన్ననో "ఈవిశ్వేశ్వరుని ఖడ్గముయొక్క పెద్దపోకడలచేఁ గంఠమును గడుపును జెడిపోఁగా శత్రువులయొక్క స్త్రీసమూహములు శోకమాకారముఁ దాల్చినట్లున్నయవయవములతోఁ బరితపించును" అనునర్థముతోఁచును. ఇచట ఎరియున్ అనునది క్రియాపదము. ఈపాఠమున నంతకంటె నర్థసారళ్యము గలదు. కావున నీపాఠమే సమంజసము కానోపును.

ఇట్లొక్కొక్కపాఠమును సోపపత్తికముగా వివరింపఁదొడఁగినచో గ్రంథవిస్తరమగునుగాన నీకవిమీఁద వ్రాఁతప్రతులందలి పాఠభేద

ములనుమాత్రమే వివరించువాఁడ. వ్రాతప్రతుల పాఠములలోఁ గొన్ని లేఖక ప్రమాదములుండియుండును. అట్టితావుల ముద్రితప్రతులందలి పాఠములే గ్రాహ్యములు. ఏమైన నున్నవాని నున్నట్లుగఁ దెలిపితిని. విమర్శకులందలి గుణదోషములఁ బరిశీలించి సరియగు పాఠమును గ్రహింతురుగాక యని నామనవి

ఈ పాఠభేదములను నిరూపించునపుడు తొలుత ముద్రితపాఠములును బిమ్మట వ్రాఁతప్రతుల పాఠములు నుండును. 'క' 'గ' 'చ' అనునవి వెనుక నేఁ దెలిపిన సంఖ్యలుగల వ్రాఁతప్రతులందలి పాఠములకు సంకేతములుగాఁ దెలియునది. వెనుకఁ జర్చించిన పద్యములను వదలి మిగిలిన పద్యములందలి పాఠభేదములను క్రమముగఁ దెపులుచున్నాఁడను.

ప్రథమోల్లాసము.

౧ విద్వద్విశ్రమహేతుకం విహరతాం చాళుక్యవిశ్వప్రభా
గ. విద్వద్విశ్రమహేతుకం విహరతాం చాళుక్యవిశ్వప్రభో.
౫ అశ్రుతవైరివర్గుఁడు సమాశ్రితభర్గుఁడు
గ. అశ్రుతవైరివర్గుఁడు సమర్చితభర్గుఁడు.
౮ స్పందనమొప్పఁ జెప్ప బహుపక్షబలంబునఁ గ్రంమఁ జెంది
గ. స్పందన నొప్పఁ జెప్ప బహుపక్షఫలంబునఁ గ్రంమఁ జెంది.
రాజహంస నివహంబులఁ బట్టి వధించి సన్నతిన్
గ. రాజహంస నివహంబులగిట్టి వధించు సన్నతిన్.
౧౧ ఛందోవిచిత్రప్రచారము క. ఛందోవిచిత ప్రచారము
౧౨ కనుఁగొని మొనఁ గూర్చియిత్తు క. కనికొని మొనఁ గూర్చి యిత్తు
౧౯ అర్థఘనతత్త్వవిబుద్ధము, భావముగ. అర్థవశతత్త్వవిబుద్ధము భావము
౨౦ అట్టివిజ్ఞానకలితమై యమరుభావము
క. గ. అట్టి విజ్ఞానకలితమై యలరుభావము.
సంజ్ఞలఁ దనర్చు, క. గ. సంజ్ఞలఁ దనర్చి

రసనిదానంబుగాఁగ, క. రసనిదానంబనాఁగ
గ. రసనిదానంబునాఁగ
౨౪ విశ్వజనపాలుని, క. గ. విశ్వనరపాలుని
౨౬ చతురాహ్వయంబు లుద్దీపనముఁల్
క. గ. చతురాహ్వయముల నుద్దీపనముల్
౨౭ హారకేయూరమంజీర కంకణకంఠికాదులు
క. హారకేయూర మంజీర కంకణకర్ణికాదులు
విభవములఁ బొందుఁజాళుక్య విశ్వవిభుఁడు
క. గ. విభవములఁబొందుఁ జాళుక్యవిశ్వనాథుఁడు
౨౯ లేఁతనిగ్గుతోఁ క. గ. లేఁతసిగ్గుతోఁ
బొదలెడి తారకల్, క. గ. బెదలెడి తారలున్
చెలికత్తెలకందముసేయు, క. గ. చెలికత్తెల కర్ణముసేయు
చెప్పనొప్పుగఁన్, క. చెప్పనొప్పగన్, గ. చెప్పెనొప్పగన్.
౩౧ స్తంభంబు నాఁగ నెఱుఁగఁగవలయున్
క. గ. స్తంభంబునాఁగనెరయఁగవలయున్
౩౨ క్రొవ్వటియని, క. గ. క్రొవ్విరియని
పాలుపడున్ బగలు, క. గ. పాలుపడున్ బగతి
౩౩ ఇష్టస్పర్శన ప్రకాశన విధులన్
క. గ. ఇష్టస్పర్శన ప్రకాశితమరయన్
౩౪ గాఢాలింగనముల, క. గ. గాఢాలింగనమున
వఙువున నొప్పున్, క. గ. వఙువుననొప్పెన్
౩౫ సంహతి యస్రసు వంద్రము, క. గ. సంహతి నస్రసు వంద్రము
నఖముఖకృతమార్జనవిధులు, క. గ. నఖముఖకృతసర్జనవిధులు
౩౬ పరసృతవనితా, గ. పరసుతవనితా
౩౭ భయరోమహర్షణాదుల
క. భయరోష మర్షణాదుల, గ. భయరోమహర్షణాదుల

౨౮ రాగము గాఁలుకఁ దేర్పఁగ క. గ. రాగమున నలిగి తేర్పఁగ
నాగతుఁడగు, క. నాగరుఁడగు
రమణీకలంగెన్, క. గ. రమణీయలంగెన్
౩౯ హర్షాదిరుజలు, క. గ. హర్షాదిజరలు
౪౦ మదవిమతులు వడవడ క. గ. మది విమతులు వదవద
౪౧ నెమ్మది మూర్ఛిల్లి, క. గ. నెమ్మది మూర్ఛిల్లు
౪౪ సారమతి విశ్వనృపతిని, క. సారమతి విశ్వనృప నిను
౪౫ చెమరు వాటిల్లు, క. గ. చెమట వాటిల్లు
౪౮ విబోధ కౌత్సుక్యమలును, క. గ. విబోధ సౌత్సుక్యమలును
౪౯ కారణంబై యొంటన్, క. గ. కారణంబై యొకటన్
౫౦ క్లేశముడుప నింతులతరమే, క. క్లేశముడుప నింతులవశమే
౫౧ ఇదియును నదియును యట్లయి. గ. ఇదియును నదియును వెల్లె.
౫౪. ఈనవశిశిరోపచార మేటికి నెలఁతక్
క. ఈనవశిశిరోపచార మేటికి నలఁతక్
గ. ఈనవశిశిరోపచార మేటికి నలితక్
౫౬ కించిత్సంపదవిద్యో, క. గ. కించిత్సంపద్విద్యో
నించునె విశ్వమేదినీశ్వరుసభలోన్
క. నెంచరు విశ్వమేదినీశ్వరుసభలోఁ
గ. నించవు విశ్వమేదినీశ్వరుసభలోఁ
౫౭ పరబలమదవిద్యా, క. గ. పరబలగుణవిద్యా
తెలుచగు దోషాచరణము, క. గ. తెలుచుగ దోషాచరణము
౫౮ కవిగరిష్ఠు లసూయల్, క. గ. కవివరిష్ఠు లసూయక్
వేమఱు భావింతురు, క. గ. వేమఱుఁగావింతురు
౫౯ పొందుగ నిజకృత్యంబుల, క. గ. పొందగు నిజకృత్యంబుల
చందం బతిప్రీతి నెఱుఁగఁజను, క. గ. చందం బాధృతి నెఱుంగఁజను
౬౧ జనులరయంగఁ, క. గ. జనులడరంగఁ

౬౩ ఘుర్మతనువిదళితలత, క. గ. ఘుర్మతనువిరళితలత

౬౪ అలఁతవోడమ సడలుచు, క. అలతమొదవ, గ. అలతవోడమ.

పడతుకలు పతులు మనుగడ, క. పడతులకుఁ బతులు మునుకడ

గ. పడతుకలపతులు మునుకడ

నడరఁగఁ గరవాలభైరవార్చలుసేయన్

క. గ. నడరక కరవాలభైరవార్చలు సేయన్

౬౬ మనలాసికాతనూల్లాసము, క. మనబాలికాతనూల్లాసము

౬౭ చింతనవిధుల మెఱుపు, క. గ. చింతనవిధుల నోదవి

౬౮ నానతిఁజేసిన, క. నారతిఁజేసిన, గ. నాళతిఁజేసిన

పికంబు గూయు, క. గ. పికంబు గూసిన్

౭౦ దూరమునంగని రాగసక్తయై. క.గ. దూరఁగదుంగొని రాగసక్తయై

పయ్యెదఁజక్కఁజేర్చిఁ బోలపంబున మర్చిఁ గటాక్షవీక్షలన్.

క. గ. పయ్యెదఁ జక్కఁదీర్చిఁ బోలపంబు నమర్చిఁ గటాక్షవీథులన్.

౭౧ తనరు ననిష్టాగమనంబున. క. గ. తనరు ననివార్యాభిగమనమునవగు

౭౨ తదీశుత్రోవెస ముదంబున. క. గ. తదీశుత్రోవన ముదంబున

చన్నమనంబుఁ ద్రిప్పఁగా. క. చన్నమనంబుఁదివ్వఁగా

గ. చన్నమనంబు దింపఁగా

౭౩ ప్రబ్బికొను వెఱగుపాటు క. గ. ప్రబ్బికొను వెతఁగుపాటు

౭౬ నుత్యచరితవిశ్వేశ్వర. క. మత్యవిదితవిశ్వేశ్వర

గ. మత్యచలితవిశ్వేశ్వర

౭౭ రంద్ర వికారవిలోచన. క. కుంద్ర వికారవిలోచన

గ. రుంద్ర వికారవిలోచన

సాంద్రవికారముల. క. గ. సాంద్రవివేకమున

౭౮ పాలిత విశ్వంభరుఁడనుచు. క. గ. పాలితవిశ్వంభరుఁడగుచు

శశ్వత్పరి బోధసిద్ధిఁ జాటిరి జగతిన్

క. శశ్వత్పరి బోధవృద్ధిఁ జాగిఁరి జగతిన్

గ. శశ్వ త్పరిబోధసిద్ధిఁ జాఁగిరిజగతిన్.

౭౯ తత్పర తవిలంబమున. క. గ. తత్త్వరి తవిలంబమున
౮౦ వహింపవచ్చు నప్పుడు. క. గ. వహించి వచ్చినప్పుడు
౮౧ అమితవిచిత్రాలోచన. క. గ. అమితవిచిత్రాలోకన
సమయుంబుల సంభ్రమించు. క. గ. సమయుంబుల సంభవించు
ఆవేగమునాఁబడు. క. ఆవేగ మనాఁబడు
౮౨ సొబగారు విశ్వభూవరు. క. గ. సొబగార విశ్వభూవరు
౮౩ కథన వికటము. గ. కథన వికలము
౮౪ బాణకళాగర్వమున. క. బాణకళావర్గమున
౮౫ ప్రయుతముదము హర్షంబు. క. గ. ప్రియతముగా హర్షంబు
౮౭ కుపితాత్మన కుద్భవించు. క. గ. కుపితాత్ముల కుద్భవించు
మత్సరపాప వ్యపదేశంబుల. క. గ. మత్సరపాదవ్యపదేశంబుర
నెఱుఁగ నగుఁ జతురులకున్. క. గ. నెఱుంగవలయున్ జతురుల్
౮౮ అగ్నికణము లురులు నీ. క. అగ్నికణము లురుల నీ
ఈవరగండభైరవుని. క. గ. ఈపరగండభైరవుని
౮౯ అలవున నలసత. క. అలపున నలసత
౯౦ బోటులచూపుల కింపొనర్చె. క. గ. బోటులచూపులకింపొనర్చె
చెలఁగెడు తేంట్లనన్ జెలిమి. క. గ. చెలఁగెడు తేఁటులం జెలిమి
౯౨ బలోపాయ సుదర్శనాంచల విభగ్నుల.
క. పరోపాయసుదర్శనాచలవిభగ్నుల
పచరింతురెప్పుడున్. క. గ. ప్రసరింతురెప్పుడున్
౯౪ అపస్మారులగతిఁ బొగులుచు. క. గ. అపస్మారులగతిఁ బొరలుచు
౯౫ చిత్తప్రియవనితాహతి. క. గ. విత్తప్రియవనితాహృతి
౯౬ భ్రాంతులై తఱుచు. క. గ. భ్రాంతులై పఱుచు
తత్తత్ప్రదేశంబులన్. క. గ. తత్ప్రాంతదేశంబులన్.
౯౭ చిత్తమున నున్న యునికిని. క. గ. చిత్తముననున్న యునికిన
పుట్టునెఱిఁగి. క. గ. పుట్టువెఱిఁగి

౯౬　సాగరగిరిసరిదరణ్య. క. గ. సాదరగిరి సరిదరణ్య
౧౦౦　మనుజపతులకా. క. గ. మనుజపులారా !
అక్కజమగు. క. గ. అక్కజముగ
కమరిపోక. క. గ. కమలిపోక
౧౦౧　జనతయది కడు ముదంబునఁబడు.
క. గ. జడతయది దడుచు దనమనఁబడు
ఇష్టానిష్టకర్మభంజనములచో
క. గ. ఇష్టానిష్టకర్మభజనంబులచే
అడరెడు భయమోదాదులు
క. గ. అడరెడు భయమోహాదులు
౧౦౨　గుణగణవిగుణోత్కర్షణ క. గ. గుణవిగుణోత్కర్షణపరి
౧౦౪　ఆవెరగుల కలుగవలయు నలిగిన పిదపన్
క. గ. ఆవెరవులు గలుగవలయుఁ గలిగినపిదపన్
౧౦౭　నొట్టిడి నల్లంట నోవ నొల్లక మదిలో
క. గ. జట్టిడి నల్లంట ముట్ట నొల్లక మదిలో
౧౦౯　తెలియనగున్. క. గ. తెలియఁదగున్.
౧౧౧　విస్మరిత వ్యాధి మనంబడు. క. గ. విస్మరితవ్యాధియనం జను
౧౧౨　కేలెరియు నొడలు దడివినఁ. క. కేలెత్తి మొడలు దడివిన
గోలంబము లూర్పులే శిఖుల మండిపడున్
క. రోలంబము లోర్పు వేశిరుల ప్రమాదిపడున్
గ. రోలంబము లోర్పు ఏశిరుల ప్రమాదిపడున్
౧౧౪　తూణముఖంబునందు. క. గ. తూణముఖంబులందు
౧౧౫　సతతరసస్థాయిభావ. క. గ. సతతనవస్థాయిభావ
౧౧౬　స్థానజాతచేష్టాంగకమై. క. గ. చ. స్థానజాతచేష్టాత్మికమై
౧౧౯　ప్రతిపాదన మెఱుఁగందగు. క. గ. చ. ప్రతివాదనమెఱుఁగం దగు
౧౨౦　ఎత్తిఁగితి మనుచున్. క. గ. చ. ఎత్తిఁగితి మనుచున్

౧౨౧ శోకంబు౯గను మదిలో. క. గ. చ. శోకంబు౯జను మదిలో

౧౨౨ అంతరంగము నందు౯. క. గ. చ. అంతరంగమున౯ దను
నియతంబగుచుండు౯ క. గ. చ. నియతంబుగనుండు౯
బ్రాణినికరంబులకు౯. క. గ. చ. బ్రాణినివహంబులకు౯

౧౨౯ శ్రవణావలోకకథనంబులచే. క.గ.చ. శ్రవణావలోకకదనంబులచే

౧౩౦ బిరుదార్థము నిలుపలేని బిరుసు నృపులకు౯
క. బిరుదార్థము నెఱపలేని బిరుదపు నృపుల౯
గ. చ. ....బీరపున్నృపుల౯
అరుమగ క. గ. చ. అరుదగు

౧౩౨ విశ్వభూవిభు౯డు. క. గ చ. విశ్వభూవరు౯డు

౧౩౩ సంసారవికారము. క. గ. చ. సంసారవిచారము

౧౩౪ మహీలలనాపాలనమున నెనకమెస౯గుచో
క. మహీలలనాకృతినెసంగు నింపులు గనుచో
ఓలియతీంద్రులు. క. గ. చ. వాలి యతీంద్రులు.

౧౩౫ ఇది నానావిధభావబోధపద బిం దేరాజు రాజత్కళా
క. గ. చ. ఇది నానావిధ భావసంఘపదలెత్తింగెన్ రాజు రాజత్కళా
భవాపాయంబు౯ దూలించు. క.గ.చ. భవాపాయంబు౯దూలించి
సమ్యగ్రాజతేజోనిధీ! క. గ. సమ్యగ్రాజవిద్యానిధిన్.
చ...విద్యానిధీ!

౧౩౬ ఆత్మవిద్యావరిష్ఠుం౯డు. క. చ. ఆప్తవిద్యాపటిష్ఠుండు
గ. ఆప్తవిద్యావరిష్ఠుండు
అంగనాశీవికాసుండు. క. గ. చ. అంగనాశీవికాసుండు

ద్వితీయోల్లాసము.

౧ తేజోఽలంకారు౯డు ధృతిసురశైలు౯డు
క. గ. చ తేజోఽలంకారక సీమాశైలు౯డు

౨ ఆయ్యుపేంద్రుఁడటులేఁగెన్ గాన.
క. గ. చ. అయ్యుపేంద్రుఁ డిపు డేతెంచెన్ గాన
నాథత్వమెంతేనొప్పు. క. గ. చ. నాథత్వ మిట్లేనొపున్
3 భావితశృంగారరసము. ,, భావికశృంగారరసము
౫ స్థాయిభావంబులకు. గ. చ. స్థాయిభావంబునకు
వెన్నకుఁ బాకసంప్రాప్తిఁజేసి.
క. గ. చ. వెన్నకుఁ బాక సంప్రాప్తి చేత
౧౧ చుంబనమోదనప్రసాధనవిధులన్.
క. గ. చ. చుంబనసముచిత ప్రసాదనవిధులన్
౧౨ లజ్జాహాసభావంబు. క. గ. చ. లజ్జాహాసభాసంబు
నెచ్చెలికేసొంపు. క. గ. చ. నెచ్చెలికిన్‌సొంపు
౧3 పంచవిధభావకలిత. ,, పంచవిధభావకథిత
గలసి. క. గడిసి. గ. చ. గదసి
౧౪ ఇందు శృంగారరసమును. క. ఇంక శృంగారరసమును
వివిధభావాదిక క్రియావింశతియును
క. వివిధభావోదయక్రియావింశతియును
గ. చ. వివిధభావోదయత్రయీవింశతియును
ఎఱుఁగఁబడు భావకుల. క. నెఱుఁగఁదగు భావ్రకులు
గ. చ. ఎఱుఁగబడు భావ్రకుల
కలిత, క. గదిత, గ. చ. కథిత
౧౫ ఇంగితముగఁ దత్ప్రకారను. క.గ.చ. ఇంగితము లఁ దత్ప్రకారము
౧౭ సదోదారతయును. క. గ. చ. సదుదారతయును
అయత్న సంభవములగుచు. క. గ. చ. అయత్నసంభవము లనఁగ
౧౮ కిలకించితాభిధంబు. గ. చ. కిలికించితాభిధంబు
౧౯ విదితములిన్నియునుగూడి. గ. చ. విదితములన్నియునుగూడి
౨౧ కడకన్నులయందిడి మున్నువోలె.

క. కడకన్నులయందిడె గ. చ. కడకన్నులయంటిద
వైమాళిపుటాటకుంజనదు. క.గ.చ. కైమాళిపుటాటకుంజొరదు
౨౨ శృంగారావిర్భావనివాసము. ,, శృంగారావిర్భావనిదానము
౨౩ అరవిరితమ్మిలో. గ. చ. అఱవిఱితమ్మిలో
చూడ్కులదండడించు. క. గ. చ. చూడ్కులఁగందళించు
కన్గొనె సిగ్గుముందఱన్. క. కన్గొన. క. గ. చ. సిగ్గుమొంగటన్
౨౫ చాళుక్యవిశ్వేశ్వరున్, క. గ. చ. చాళుక్యవిశ్వప్రభున్
౨౬ తలరు నన్యోన్యతుల్యగాత్రములయందు
క. తనరు నన్యోన్యతుల్యకాయములయందు
గ. చ. తనరు నన్యోన్యతుల్యరాత్రములయందు
౨౭ చనునింతికి, క. గ. చ. చనుగొంతికి
భూషణనికాయములం దడవంగ
క. గ. చ. భూషణనికాయములం దొడగంగనేల.
౨౮ విద్యాకౌశలులు. గ. చ. విద్యాకౌశలురు
ఎఱుఁగఁగాఁ దగు బుద్ధిన్. క.గ.చ. ఎఱుఁగగాఁ బడుబుద్ధిఁ
౨౯ గరువంపు నడం బొలుపార. క. గరువంపు నతంబొలుపార
గ. చ. గరువంపు నతం బొలుపార
౩౦ నిరస్తాలంకాల కరణయుగు. క గ. చ. నిరస్తాలంకార కిరణయుగు
౩౨ హృద్యమగుటఁ దా మాధుర్యం. ,, హృద్యమగుటఁ దారమ్యత్వం
మండన లగనంబున. క. గ. మండలగనగఁక
౩౩ సుశ్రీలఁ దనర్పఁగ్రొవ్విరుల. క. గ. చ. సుశ్రీలఁదనర్చుగ్రొవ్విరుల
౩౪ వ్రీడోదిత భయముఁ దగ. గ. చ. వ్రీడోదితభయముండఁగ
౩౫ సత్యాశ్రయాస్థల దత్యాతతసిద్ధులఁ విధికళాచాతుర్య మొప్పంజూమీ
క.గ.చ. సత్యాశ్రయస్థలదత్యాతతసిద్ధులవిభుకళాచాతుర్య మొప్పంజూమీ
౩౬ లలనకుఁ దగమ గుడనివేస్కల
క. చ. లలనకుఁ దలమగు తనివేస్కల
గ. లలనకుఁ దలమగుడనివేస్కల

౩౭ పురణింప క. గ. చ. పురణించె
సాలమినెన్న ,, సాలమి నెన్న
సోలముందెలుప ,, సోలమిందెలిపె
౩౯ మహారోషంబు సైరింప ,, మహారోషంబు సైరింపు
మానమాభరణమై. క. మానమూవరణమై
౪౦ మనోరంజన ప్రసాదంబగుమర్.
క.గ.చ. మనోరంజన ప్రసాదనమగుమర్
౪౧ శ్రీరమణీసరస్వతుల చేతలు. క.గ.చ. శ్రీరమణీసరస్వతుల చేష్టలు
వారిగనిమ్మరునట్ల యుత్తురవాఖకి.
క.గ.చ. వావిరి నిమ్మనునట్ల యిత్తురా నారులకుర్
౪౩ కడమూర్కిలోన క. కవమూర్కిలోన.
౪౪ మానినవారణ శాటకంబునుర్.
గ. చ. మానినవారణచేటకంబులుర్.
చెలువుఁగోరి ధరించిన. క. గ. చ. చెలువు వోఁ ధరి యించిన
౪౭ కజ్జలంబునిడి ,, కజ్జలం బొనఁగి
పరిణయాలంకార ,, పరిణయాలంకారు
చూచె విలోచనప్రభలు విభ్రాజిల్ల.
క.గ.చ. చూచు విలోకనప్రభలు విభ్రాజిల్లె
౪౯ విలోచనాంతముల క. గ. చ. విలోకనాంతముల
చూడఁడన్నలఁతను. గ.చ, చూడ నన్నలఁతను
నెక్కొనుకూరిమిచంద మెట్టిదో.
క.గ.చ. నెక్కొను మక్కువచంద మెట్టిదో
౫౧ చూపట్టు భూదేవి క. గ. చ. చూపట్టెభూదేవి
తత్తద్విజృంభక్రియల్ ,, తత్తద్విజృంభక్రియల్
౫౨ పరిపీడాదుల సుఖంబు ,, పరిపీడాదర సుఖంబు

౫౩ చళుక్యనాథుని ,, చళుక్యనాథుఁడు
ఆశౌగంధికశ్రేణిచే ,, సశౌగంధికశ్రేణిచే
జన నర్పించెను. క. చ. జన నర్పించెను
గ. జన నర్పించెదు
౫౪ మొఱఁగి పోవుట. క. మోగిపోవుట
౫౫ నుతించు నెప్పుడుర్. క. గ. చ. నుతింప నెప్పుడుర్
౫౬ వికసితవర్తనమున క. చ. వికసితవర్తనమున
సేవకవర్తనమునను. క. సేవకవృత్తమునను
౫౭ కనఁగొన నొప్పు కంఠమున. క.గ.చ. కనుఁగొన నొప్పు నంగములు
రంజనముగ నాడె ,, రంజనమున నాడె
చరణక్రమంబులర్ ,, చరణభ్రమంబులర్
౫౮ నొప్పఁదది విహృతి రసికుల ,, నొప్పు విహృతంబు రసికుల
౫౯ డెందము విన్ననయ్యె ,, డెందము వింతయయ్యె
ఒకడిల్లఁదనం బొడఁగూడె. క. ఒక డిల్లఁదనంబునఁ గూడి
ముందటి లాగు గాదు. క. గ. చ. ముందటిలాగు గాదు
తన్ను సోఁకుటల్ ,, తన్ను జోఁకుటల్
౬౦ లలిత శ్రవణాలోకన ,, కలితశ్రవణాలోకన
౬౧ అవల జాగర మన ,, ఔల జాగర మన
త్రపాసంత్యక్తమనఁగ ,, త్రపాసంత్యక్తినాఁగ
ద్వాదశావస్థమై ,, ద్వాదశావస్థలై
ప్రౌఢజనులు ,, ప్రౌఢమతులు
౬౨ ఎక్కెక్కించుర్ ,, ఎక్కెక్కిండర్
౬౩ ఉల్లముఁజూపు చూపు లన నొల్లని యుగ్గలు
క.గ.చ. ఉల్లముఁ జూపు చూపులును నొయ్యన యుగ్గలు
పెక్కువ మక్కువ చక్కడంబులుర్

,, పెక్కువ మక్కువ చక్కదంబులున్
రంజిల్లుఁ జళుక్యవిశ్వనృపశేఖరు
,, రంజిల్లెఁ జళుక్యవిశ్వనృపశేఖరు
౬౫ చూపులం దోరలి మానుగ. క.గ.చ. చూపులం దోరలిమానక
నానఁగఁ గారుకొన్న. క. మానుగఁ గాఱుకొన్న.
గ. మానుగఁ గోరకున్న చ. మానుగఁ గారఁగొన్న
సొంపలరారెడు　　క.గ.చ. సొంపెసలారెడు
౬౬ పొందెడిచో　　,, పొందెడుచో
౬౭ దక్కల యిక్కల నున్న　　,, దక్కల నిక్కల నున్న
మరునమ్ములు వమ్ములు　　,, మరునమ్ముల వమ్ములు
౬౮ సంతసము చేయు నుచితా. క. సంతతముఁ జేయు రుచితా
గ. చ. సంతతముఁ జేయు నుచితా
౬౯ తగులేమ లీధరన్　　క.గ.చ. తగులేమ లాదరా
రాజకళాధరత్వమున్　　,, కళాధరత్వముల్
౭౦ నల్లలనుడుకుచు నుండెడి　　,, నుల్లలనుడుకుచు నుండెడి
జాగరాభిధానం బయ్యెన్　　,, జాగరాభిధానముఁబడయున్
౭౧ వేడ్కలీను పగలుం బగలయ్యె. క. వేడ్కలేలు పగలుం బగలయ్యె
అయ్యెనుదాన దీనికిం　క.గ.చ. పగలయ్యెనటేని దీనికిం
చంద్రు నింపలరఁగఁ జూచుటం గువలయ ప్రియుఁడంటయు
గ. చ. విశ్వనృపాల చంద్రుఁడే నలవను రూపు సంగువలయ
౭౨ సంగతి యురుదైన. క. గ. చ. సంగడి మెడరైన
౭౩ అటమటమేల　　గ. చ. అటమిటయేల
క. అటమిటియేల
మంగనసంగద భంగులయ్యె. క మంగగ యంగద భంగులయ్యె
గ చ. సంగద సంగద భంగులయ్యె

సీకడ నాడి పాడిరే క. నీకెడ యాడి పాడిరీ
వింట దూప దనువింట క.గ.చ. వింట తూప తనువింద
౭౫ పల్కు తింపార ,, పల్కె దింపార
౭౬ గజి బిజి గా ,, గసిబిసిగా
౭౭ క్రొన్నవఁగొన్న ,, క్రన్నవఁగన్న
తలంపు నలంప కున్న ,, తలంప నలంపకున్న
నేవెన్నెల నిల్తు ,, నేవెన్నెల కోర్తు
౭౮ తాపభర మది నాతికి ,, తాప భరమన్నాతికి
సంజ్వరమునంగ ,, సంజ్వరము నాఁగ
౭౯ వేచని విశ్వనాథు గుణవిశ్రుతుఁ డో కొనివత్తు మంచు
క.గ.చ. వేచని విశ్వనాథు పృథివీవరసుందరుఁ దెత్తుమంచు
పలుకెల్లగఁ జూచితి క. పలుకెల్లను గ. చ. పలుకెల్లగ
నోమిదేల క.గ.చ. నోమితేల
కీచలిమందు లేమిటికి ,, నీచెలిమందు లేమిమరు
నీవల నావలఁ దావలంబులై ,, లేమికిఁ దావలంబులే
౮౦ మోహా సంజ్ఞంబరయుక్ ,, మోహాసంజ్ఞంబడయుక్
౮౧ దీప్తులు మాటు సేయుచో ,, దీప్తుల మాటుసేయుచో
మన యూసలు క. మనమాసలు
పలుకెన్నరు క. గ. చ. పలుకెన్నను
౮౨ సొమ్ముల పేరు ,, సొమ్ముల జరుగు
ఇంద్రియగుణావర్తన గ. చ. ఇంద్రియగుణావర్తన
౮౩ తేటి జోటి నడయూడెను క.గ.చ. తేఁటి దూటి యుదయూడెను
నింతియు ,, నింతిని
వదలక నోమి నోమి యుదసం గడఁగానఁక
క. వదలక నోమి యేమి యుద సంగద గానఁగ
౮౪ ద్వాదశ దశయుం గలుగు. క.గ.చ. ద్వాదశియును దశ గలుగును
చెప్పిరార్యులు ,, చెప్పరార్యులు

౮౫ కలువదండలు మాటికిఁ బాటి ,, కలువతండము సాటికిఁ బాటి
తూపుల నవచ్చుట మెచ్చుట ,, తూపులనువచ్చుట మెచ్చుట
చిక్కుఁగ నిక్కడ కేఁగుదెంచితిఁ
క.గ.చ. చిక్కుల (లు) నిక్కడి కేఁగుదెంచితిఁ
౮౬ పొలఁతుక చూచురా యబలపోకులు తేకులువిచ్చి
క.గ.చ. పొలఁతుక చూతురా దబలు పోకులు రేకులు దెచ్చి
చన్నుఁ గ్రేవలఁ బలుమాఱు గప్పెడు
,, చన్నుఁ గ్రేవలు పలుమాఱు గట్టెడి
పొలుచు లలాటరేఖ గని
గ. పొలుచులలాటరేఖగతి
౮౮ కరుణము క.గ.చ. కరుణయు
౯౦ మందముగ క. మందమగు
చేష్టితమగుచున్ క.గ.చ. చేష్టిత మరయున్
౯౧ పట్టి సంకల్పపురాల నవ్వ క. మించి సంకల్పపురాల నవ్వ
శిబికర్ణుల చాగము సేవగించు క. సిబికర్ణుల సాగము గేనగించు
౯౨ హాస్యమున కమరు గ. చ. హాస్యంబు నమరు
ఎఱిఁగింతుఁ దగు నెఱుంగ ,, ఎఱిఁగింతుఁ దగ నెఱుంగ
౯౩ వికాసికపోలము క. గ. వికాస కపోలము
౯౫ విహసితమును బ్రహసితము. ,, విహసితము నుపహసితము
మృదులనినదము బ్రహసితము ,, మృదులనినద ముపహసితము
౯౬ శిరశ్చపలము క. శిరశ్చలనము
౯౭ ఆకులితాలంబభావము క.గ.చ. ఆకులతాలంబభావము
౯౮ ప్రాపించుఁ జక్కని ,, ప్రాపించెఁ జక్కని
చను దీనుండయి హీనుఁడై ,, చను హీనుండయి దీనుఁడై
౯౯ అనుభావములుగాఁగఁ గరుణమునకు
క, అనుభావములు నాఁగఁ గరుణ మమరు

క. చ. ....నాఁగఁ గరుణ నమరు

౧౦౧ సాధువిభావాదికముల. క. గ. చ. సాధుకిసాదాదికముల

విరోధంబులఁ దెలియఁదగు. క. విరోధములు దెలియఁదగు

౧౦౨ చూపి నటత్ర్యింబకలీల. గ. చ. చూపి నిజత్ర్యంబకలీల

జెక్కుల జక్కడచుల చ. జక్కం జక్కడచుల.

బలంబు నెఱపున్ క.గ.చ. చలంబు నెఱపున్

నెంచుఁ బొడమాయించు ,, నొంచుఁ బొడమాయించు

౧౦౪ వికృతనయనరాగాధర ,, భృకుటి నయన రాగాధర

స్వనగద్గదవైవర్ణ్య క. స్వరఘుర్ఘరవైవర్ణ్య

గ. స్వనఘుర్ఘరవైవర్ణ్య

౧౦౬ సులభోత్సాహ స్థిరోభావ

క. చ. సులభోత్సాహాస్థిరోభావ

గ. సులభోత్సాహాస్థేయోభావ

౧౦౭ దానవీరసంజ్ఞం బడయుల. క. చ. దానవీరరస మగునడియుల

౧౦౮ పొడచూచి నంతటనె క.గ.చ. పొడచూచి యంతటనె

అర్థము ననంఖ్యాకంబుగా ,, అర్థ మతిసంఖ్యాకంబుగా

౧౧౦ పనగల్గును దారసార ,, పనగల్గును దానసార

రసికోత్సవమై ,, రసికోత్సుకమై

౧౧౧ చారుతరత్తరవారి గ. చ. చారు చరత్తరవారి

క. చారు చలత్తరవారి

ప్రజ్వలచ్ఛితిశిఖిమునంకపీఠమును జెందె నరాతివధూటిపోలిల్.

క.గ.చ. ప్రజ్వలచ్ఛితి యగు నంకపీఠమునఁ జెందె నరాతివధూటిపోరిల్

౧౧౩ విద్వేషముమ్మరుఁ దూలించి. క.గ. విద్వేషి ముమ్మరుఁగూలించి

౧౧౪ పటహా నిస్వానంబులు క.గ.చ. పటహా నిధ్వానంబులు

విభావసంజ్ఞము లరయుల ,, విభావసంజ్ఞం బడయుల

౧౧౭ క్షితిదానదయారణసంగతులకు ,, క్షితిపై దానదయారణగతులకు

వితతయశోచిత ,, వితతియశోచిత

౧౧౭ వ పద్యము తరువాత "ఇది వీరరస ప్రితయము" అని కలదు.

౧౧౮ ప్రవ్యక్తంబగు భయము యగు భయానకమహిత్రోద్రిక్త

క.గ.చ. ప్రవ్యక్తంబగు భయము తగు భయానక మహితోద్వృత్త

౧౧౯ వితత భయానకంబయిన క.గ.చ. వితత భయాకరంబయిన

గని యెల్ల వైరులఁ మతి దెరలించు

క.గ చ. గని యట్ల వైరులఁ మతివెరపించు

నంచు వెతమాయ లొసర్తురు భీకు లద్రులఁ

,, నంచు వెడ (డ) మాయ లొసర్తురు భీతు లద్రులఁ

౧౨౧ జను నెఱుఁగంగఁ క. గ. చ. జనుఁ దెలియుంగఁ

౧౨౨ జరపక విశ్వనాథునకు క. జరపగు విశ్వనాథునకు

మేని పుండ్లనుం బురువగు క. మేనిపుండ్లచే బురదగు

గ.చ. మేనిపుండులం బురవగు

దొరచెడి పురువ్వులం క. గ. దొఱఁగెడు పురువ్వులం

చ. దొఱఁగెడు పురువ్వులం

౧౨౩ ఎప్పుడుఁ గాఱు చొంగలకు నెత్తిన చిప్పయుఁబోని మోవిపై

క. ఇప్పుడు గాఱు చొంగలుగు నెత్తిన చివ్వయుఁ బోని మోవిపై

కడుపుచీలిన కప్పయుఁ బోని యచ్చటుఁ

క.గ.చ. కడుపు చీరిన కప్పయుఁ బోని మెచ్చటుఁ

దప్పక సొమ్ముగాఁ. క. దప్పని సొమ్ముగా. గ.చ దప్పనికొమ్ముగా

దనరఁ దప్పులు మాటల. క.గ.చ. దనరు తన్వుల మానుట

శాత్రవుల నొల్లఁడు ,, వాదముల నొల్లఁడు

విశ్వ నరేంద్రుఁ డూకొనఁ ,, విశ్వనృపాలుఁ డూకొనఁ

౧౨౪ మదికి లాగు గాని ,, మనసు లాగుగాని

౧౨౯ చళుక్యభూవిభు యశోవృద్ధి ,, చళుక్యభూవరు యశోవృద్ధి

౧౩౦ పులకస్వేద ప్రమదము ,, పులకస్వేద ప్రముఖము

సంచారులు గాఁజను ,, సంచారులు నాఁజను

౧౩౧ సమకొను నాలంబన మన ,, సమమగు నాలంబనమన

నతులము శాశ్వతము ,, నమలము శాశ్వతము

౧౩౨ బ్రహ్మప్రబోధస్థితిన్ ,, బ్రహ్మప్రబోధక్రియన్

విశ్వాత్మావరుఁడెప్పుడున్ ,, విశ్వాత్మావిభుం డెప్పుడున్

౧౩౪ విష్ణుఁడు కర్త ,, విష్ణుఁడు భర్త

కరుణ కాపాయంబు. చ. కరుణాకపాయంబు

౧౩౬ బీభత్స మది యజుః ప్రసూతము

క.గ.చ. బీభత్స మట యజుః ప్రసూతము

౧౩౭ ఆది శృంగార జాతంబు. క. మహిని శృంగారజాతంబు

బీభత్సమునను భయానకంబు.

క.గ.చ. బీభత్సకమున భయానకంబు

౧౩౯ దరలు తమలోన. క. వరలు తమలోన

౧౪౦ అంగిరసప్రవృద్ధికిన్. గ. చ. అంగరసప్రవృద్ధికిన్

౧౪౧ రసవస్త్రప్రబంధలంపటుఁ బతిభూమఘవుఁడని మతిమొనర్తురు

క.గ.చ. రసవస్త్రప్రబంధలంపటు లతి భూమఘవుఁడని వినుతిసేతురు

౧౪౨ కంటకారసికహర్త. గ. చ. కంటకార సికహర్త

౧౪౩ వారివినిపతిత. క. గ. చ. వారినిసీపతిత

౧౪౪ సకరుణావృతచిత్తున్. క. సకరుణహితచిత్తున్

సత్త్వసంజాతవృత్తున్. గ. సర్వసంజాత వృత్తున్

కుకవిజన విదూరున్. క. గ. చ. కుకవిరచన దూరున్

---

౧౧౭ క్షితిదానదయారణసంగతులకు ,, క్షితిపై దానదయారణగతులకు
    వితతయశోచిత ,, వితతియశోచిత
౧౧౭ వ పద్యము తరువాత "ఇది వీరరస త్రితయము" అని కలదు.
౧౧౮ ప్రవ్యక్తంబగు భయమ యగు భయానకమహితోద్రిక్త
క.గ.చ. ప్రవ్యక్తంబగు భయమ తగు భయానక మహితోద్వృత్త
౧౧౯ వితత భయానకంబయిన   క.గ.చ. వితత భయాకరంబయిన
    గని యెల్ల వైరులర్ మతి దెరలించు
క.గ చ. గని యట్ల వైరులర్ మతివెరపించు
    నంచు వెతమాయ లొనర్తురు భీరు లద్రులర్
  ,, నంచు వెద (డ) మాయ లొనర్తురు భీతు లద్రులర్
౧౨౧ జను నెఱుఁగంగర్   క. గ. చ. జనుఁ దెలియంగర్
౧౨౨ జరపక విశ్వనాథునకు   క. జరపగు విశ్వనాథునకు
    మేని పుండ్లనుం బురువగు   క. మేనిపుండ్లచే బురదగు
    గ.చ. మేనిపుండులం బురవగు
    దొరచెడి పురువ్వలం   క. గ. దొఱఁగెడు పురువ్వలం
    చ. దొఱఁగెడు పురువ్వలం
౧౨౩ ఎప్పుడుఁ గాఱు చొంగలకు నెత్తిన చిప్పయుఁబోని మోవిపై
  క. ఇప్పుడు గాఱు చొంగలుగు నెత్తిన చివ్వయుఁ బోని మోవిపై
    కడుపుచీలిన కప్పయుఁ బోని యచ్చటుర్
క.గ.చ. కడుపు చీరిన కప్పయుఁ బోని యెచ్చటుర్
    దప్పక సొమ్ముగాఁ. క. దప్పని సొమ్ముగా. గ.చ దప్పనికొమ్ముగా
    దనరఁ దప్పులు మాటల. క.గ.చ. దనరు తప్పుల మానుట
    శాస్త్రవుల నోల్లఁడు ,, వాదముల నోల్లఁడు
    విశ్వ నరేంద్రుఁ డూకొనర్ ,, విశ్వనృపాలుఁ డూకొనర్
౧౨౪ మదికి లాగు గాని ,, మనసు లాగుగాని

౧౨౮ చళుక్యభూవిభు యశోవృద్ధి ,, చళుక్యభూవరు యశోవృద్ధి
౧౩౦ పులకస్వేద ప్రమదము ,, పులకస్వేద ప్రముఖము
సంచారులు గాఁజను ,, సంచారులు నాఁజరు
౧౩౧ సమకొను నాలంబన మన ,, సమమగు నాలంబనమన
సతులము శాశ్వతము ,, సమలము శాశ్వతము
౧౩౨ బ్రహ్మప్రబోధస్థితిఁ ,, బ్రహ్మప్రబోధక్రియఁ
విశ్వాత్మావరుఁ డెప్పుడుఁ ,, విశ్వాత్మావిభుం డెప్పుడుఁ
౧౩౫ విష్ణుఁడు గర్త ,, విష్ణుఁడు భర్త
కరుణ కాపాయంబు. చ. కరుణాకపాయంబు
౧౩౬ బీభత్స మది యజుఃప్రసూతము
క.గ.చ. బీభత్స మట యజుఃప్రసూతము
౧౩౭ ఆది శృంగార జాతంబు. క. మహిని శృంగారజాతంబు
బీభత్సమునను భయానకంబు.
క.గ.చ. బీభత్సకమున భయానకంబు
౧౩౯ దరలు తమలోన. క. వరలు తమలోన
౧౪౦ అంగిరసప్రవృద్ధికిఁ. గ. చ. అంగరసప్రవృద్ధికిఁ
౧౪౧ రసవత్ప్రబంధలంపటుఁ బతిభూమఘువుఁడని మతిఁనొనర్తురు
క.గ.చ. రసవత్ప్రబంధలంపటు లతి భూమఘువుఁడని వినుతిసేతురు
౧౪౨ కంటకారసికహర్త. గ. చ. కంటకారసికహర్త
౧౪౩ వారినిపతిత. క. గ. చ. వారినీపతిత
౧౪౪ సకరుణానృపచిత్తున్. క. సకరుణహితచిత్తుఁ
సత్త్వ సంజాతవృత్తుఁ. గ. సర్వసంజాత వృత్తుఁ
కుకవిజన విదూరుఁ. క. గ. చ. కుకవిరచన దూరుఁ

ఆంధ్రసాహిత్యపరిషత్తు - ప్రతిష్ఠాపకులు.

శ్రీమహారాజా రావు వేంకటకుమారమహీపతి సూర్యారావుబహద్దరువారు పిఠాపురము మహారాజావారు, పరిషదాజీవాధ్యక్షులు.
కీ. శే. శ్రీ వేంకటగిరి మహారాజావారు.
కీ. శే. శ్రీ బొబ్బిలి మహారాజావారు.

ఉద్ధారకులు.

శ్రీరాజా వేంకటాద్రి అప్పారావుబహద్దరువారు- ఉయ్యూరు జమీందారువారు.

ఆంధ్రసాహిత్యపరిషత్కార్యనిర్వాహకసభావర్గము.

కార్యనిర్వాహకసభాధ్యక్షులు.

జయంతి రామయ్యపంతులుగారు, బి. ఏ., బి. ఎల్.

కార్యదర్శులు.

కిళాంబి రాఘవాచార్యులుగారు, ఎం. ఏ., బి. ఎల్.
కొంజయూరి వెంకన్నపంతులుగారు ఎం. ఏ.

కార్యనిర్వాహకసభాసభ్యులు.

దివాన్ బహద్దర్ కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తినాయుడుగారు (కోశాధ్యక్షులు)
వెద్దాడ రామస్వామిగారు, ఎం. ఏ.
చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు.
సాహిత్యవిశారద కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రిగారు.
కోకా శివనాథశాస్త్రిగారు, బి, ఏ.
నిడుదవోలు వేంకటరావుగారు, బి. ఏ.
ఆకెళ్ల వేంకట్రామయ్యగారు
కేశవరపు కామరాజుగారు.
పిళ్యారిశెట్టి రంగబ్రహ్మరావునాయుడుగారు.
ప్రతివాదిభయంకరం పార్థసారథిగారు, బి. ఏ., ఎల్. ఎల్. బి.

 మంచితరుణము !!

శ్రీసూర్యరాయాంధ్ర నిఘంటువు

ద్వితీయ సంపుటము.

ముద్రితమై విక్రయమునకు సిద్ధముగా నున్నది.

ఈ సంపుటమున 'క' మొదలు 'ఙ' వఱకు శబ్దములున్నవి.

సాదాప్రతి మూల్యము 4-0-0. మేలుప్రతి (Art paper) 5-0-0.

పోస్టువ్యయము ప్రత్యేకము. వర్తకులకు కమీషనును ఈయబడును.

అన్నియు సగము వెలలకే.

ఆంధ్రసాహిత్యపరిషత్కార్యాలయమునఁ బ్రకటింపఁబడిన గ్రంథములు (శ్రీసూర్యరాయాంధ్రనిఘంటువుతప్ప) వెనుకటిపరిషత్పత్త్రికల సంపుటములును **సగము వెలలకే** యిచ్చుచున్నాము. ఈ పత్రికల సంపుటములందు 1 వ సంపుటము మొదలు 8 వ సంపుటము వఱకుఁ గొన్నిసంచికలు మాత్రము లభించును. నందంపూడిశాసనము, పెదచెఱుకూరిశాసనము మున్నగు ప్రధానవిషయములతోఁ గూడిన వ్యాసములు గల సంచికలు దొరకును. 9 మొదలు 27 వ సంపుటమువఱకుఁ బూర్తిగ నున్నవి. విమర్శకులకు, విద్వాన్ శిరోమణి పరీక్షార్థులకు నుపయోగించెడి వ్యాసరాజము లిందుఁ బెక్కులు గలవు.

Printed by N. Achutaramiah at the Cocanada Printing Works Cocanada and Published by K. Raghavacharyulu, Secretary, Telugu Academy, Cocanada.